Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699

# రాజధాని వార్తలు

# RAJADHANI VARTALU

ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్ధతి కానే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu@gmail.com
94406 62699


అమరావతి  సంపుటి (Vol) : 7  సంచిక (Issue) : 148  పేజీలు (Pages) : 8  వెల : రూ. 2.00  ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)


మంగళవారం, 13 - 1 - 2026

94406 62699  rajadhanivartalu  rajadhaniv  www.rajadhanivartalu.com  NI No.: APTEL/2019/77985  Postal regd: GTR/114/2025-27  స్థాపితం : 2015

# యువతా మేలుకో

## - (జనవరి 12న యువజన దినోత్సవం సందర్భంగా)




సమాజ నిర్మాణంలో యువత పాత్ర కీలకం. క్రమశిక్షణ, విలువలు, పెద్దలపై గౌరవం, చిన్నారులపై ప్రేమ, సమాజంపై బాధ్యత, మానవత్వం కలిగిన యువత దేశ భవిష్యత్‌ను సువర్ణాక్షరాలతో లిఖిస్తుందని స్వామి వివేకానంద నమ్మారు. ఓర్పు, సహనం కలిగిన యువత దేశానికి అత్యవసరమని స్వామి వివేకానంద ఎల్లప్పుడూ చెబుతుండేవారు. చాలా మందిలా ఆయన కేవలం కరడుకట్టిన హిందూత్వవాది కాదు. ఆయన అన్ని మతాలను గౌరవించారు. ఆయన ప్రపంచంలోని ఏ దేశం వెళ్లినా .. మన దేశ ప్రతిష్టను పెంచేలా ఆయన ప్రసంగాలుండేవి. ప్రపంచ దేశాల యువత నుంచి ప్రేమాభిమానాలను పొందగలిగింది అందువల్లే. దీంతో ఆయన జయంతి రోజైన జనవరి 12ను జాతీయ యువజన దినోత్సవంగా జరపాలని భారత ప్రభుత్వం నిర్ణయించింది. భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచంలోని దశదిశలా చాటిన స్వామీ వివేకానంద 1863 జవవరి 12న జన్మించాడు. నిరాశ, నిస్పృహలతో కాలం వెళ్లబుచ్చుతున్న ప్రపంచ యువజనంలో ఆయన స్ఫూర్తి నింపారు. అమెరికా, ఇంగ్లాండుల్లోనే కాకుండా అనేక దేశాల యువతకు తన ఉపన్యాసాల ద్వారా చైతన్యాన్ని రగిలించారు. ఆయన వాగ్ధాటికి ముగ్ధులైన అమెరికా ప్రజానీకం బ్రహ్మరథం పట్టింది.

ఎంతో మంది అతనికి శిష్యుల య్యారు. పాశ్చాత్య దేశాలలోకి అడుగు పెట్టిన మొదటి హిందూ సన్యాసి ఈయనే. అమెరికాలోని చికాగోలో 1893 సెప్టెంబరు 11న జరిగిన సర్వమత సమ్మేళనంలో వివేకానంద జీవితంలోనే కాదు, భారతీయ చరిత్రలోనే ఒక కీలక మలుపు. అమెరికాదేశపు సోదర .. సోదరీమణులారా అని ప్రారంభించగానే సభ మొత్తం చప్పట్లతో మారుమోగింది. లేవండి, మేల్కొనండి..గమ్యం చేరే వరకు విశ్రమించకండి.. అన్న మాటలు ఇప్పటికీ యువతరానికి స్ఫూర్తిని కలిగిస్తుంది. ధైర్యం, ఆత్మ విశ్వాసం ఉంటే ఎంతటి కార్యాన్నైనా సాధించగలమని ఆయన యువతకు ఉద్బోధించారు. దృఢమైన నమ్మకమే విజయానికి బాటలు పరుస్తుందని వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించారు. విచారించాల్సిన విషయం ఏమంటే ఆయన తన 39 ఏళ్ల వయస్సులోనే మరణించారు.

**యువతపై వివేకానంద ప్రభావం**

ప్రపంచ యువతపై స్వామి వివేకానంద ప్రభావం అసామాన్యం. ఆత్మవిశ్వాసం, సేవాభావం, దేశభక్తి, అకుంఠితా దీక్ష, సమగ్రత వంటి గుణాలను బోధించారు. కులమతాల సంకెళ్లను తెంచి సార్వత్రిక సోదర భావనను ప్రోత్సహించారు, ఆయన బోధనలు నేటికీ యువతలో స్ఫూర్తిని నింపి, వారిని సామాజిక సేవ, ఆధ్యాత్మిక వికాసం వైపు నడిపిస్తున్నాయి.

**వివేకానంద ఆలోచనల్లో యువత**

ఆధునిక యువతపైనే నాకు విశ్వాసం ఉంది...నేను నిర్మించిన ఆదర్శాన్ని దేశమంతా వ్యాప్తి చేసేది వారే, అలాంటి యువత ముందు బలిష్టంగానూ, జవ సంపన్నులుగానూ, ఆత్మ విశ్వాసులుగానూ, రుజువర్తనులుగానూ మారాలి. ఇలాంటి యువత వంద మంది ఉన్నా చాలు, ఈ ప్రపంచాన్నే మార్చేయవచ్చని యువ శక్తిని స్వామి వివేకానంద కొనియాడారు. మీరంతా మహత్కార్యాలు సాధించడానికే జీవించామని విశ్వసించండి. బలం, శక్తి మీలోనే ఉన్నాయని గుర్తించండి. విశ్వాసంతో లేచి నిలబడి ధైర్యంగా బాధ్యతలను మీ భుజ స్కంధాలపై వేసుకోండి. భవిష్యత్తుకు మీరే బాధ్యులమని తెలుసుకోండి.... ప్రారంభం అతి స్వల్పంగా ఉందని నిరాశపడకండి. క్రమంగా ఘనమైన ఫలితాలను సాధిస్తారు.... సాహసంతో పని చేయండి అంటూ నిద్రాణమైన ఉన్న యువతను మేల్కొలిపాడు. ఒక దేశ పురోగతి అక్కడి యువత చేతుల్లో ఉంటుంది. శక్తి, సృజన, ఆలోచన, దృక్పథం అంతా యువతలో ఉందని ఆయన నమ్మారు. జోష్, ధైర్యం, కలలు, పట్టుదల – ఇవే ఒక దేశాన్ని ముందుకు నడిపించే శక్తులు. నేటి ప్రపంచం వేగంగా మారుతూ ఉండగా, కొత్త ఆలోచనలకు, ఆవిష్కరణలకు, టెక్నాలజీకి ఎక్కువ అవకాశాలు ఉన్నాయి. ఈ అవకాశాలను ఉపయోగించి యువత సమాజాన్ని మాత్రమే కాదు, దేశ భవిష్యత్తును కూడా మార్చగలదని ఆయన సంపూర్ణంగా నమ్మారు. ఆయన మార్గదర్శనం నేటి యువతకు ఆదర్శం.

# డెడ్‌లైన్ ఇచ్చినా ఖర్చు పెట్టరా...?

## కార్యదర్శులపై సిఎం సీరియస్










**అమరావతి, (రాజధాని వార్తలు):** అమరావతిలోని సచివాలయంలో మంత్రులు, ప్రభుత్వ కార్యదర్శులు (సెక్రటరీలు), విభాగాధిపతులతో జరిగిన కీలక సమీక్షా సమావేశంలో సీఎం చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధానంగా కేంద్ర ప్రాయోజిత పథకాల నిధులు సరిగా ఖర్చు చేయకపోవడంపై మండిపడ్డారు. ప్రజల సొమ్ము మురిగిపోయేలా చేసే హక్కు ఎవరిచ్చారంటూ ప్రశ్నించారు. ఈనెల (జనవరి) 15వ తేదీ డెడ్‌లైన్‌గా ఇచ్చినా ఎందుకు ఖర్చు చేయడం లేదని సీఎం నిలదీశారు. సామాజిక సంక్షేమం, గిరిజన సంక్షేమం, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖల్లో నిధులు ఎక్కువగా మిగిలిపోయాయని ముఖ్యమంత్రి ఆగ్రహించారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖలో సుమారు రూ.320 కోట్లు ఉంటే కేవలం రూ.120 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని పేర్కొన్నారు. ఈ నెలాఖరులోగా అన్ని నిధులు పూర్తిగా ఖర్చు చేయాలని, లేకపోతే వెంటపడతామని హెచ్చరించారు. అసెంబ్లీ సమావేశాలు ఫిబ్రవరి మొదటి, రెండో వారాల్లో పెట్టి, మార్చి 15 నాటికి అంతా ముగించాలని ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. మార్చి 15 నుంచి సెక్రటరీలు ఢిల్లీ వెళ్లి డబ్బులు తెస్తారని చూస్తుంటే ఇలా చేస్తారా? అని నిలదీశారు. ఇలా అయితే వారానికి ఒకసారి మీటింగ్ పెట్టాలా? అని ప్రశ్నించారు. అన్ని శాఖలతో పోల్చితే ఫైనాన్స్ శాఖ మాత్రం బాగా పనిచేస్తోందని ప్రశంసించిన సీఎం... వారే ఇతర శాఖల వెంటపడుతున్నారని తెలిపారు. ఈనెలాఖరులోగా కేంద్ర పథకాల డబ్బులు ఖర్చు చేసి, మార్చి నాటికి అందరూ ఢిల్లీ వెళ్లి డబ్బులు తీసుకు రావాలని సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు.

సనాతన ధర్మం గొప్పదనాన్ని ప్రపంచానికి చాటిన మహనీయుడు, యువతకు ఆదర్శప్రాయుడు స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తున్నాను. తన ప్రసంగాలతో నవతరానికి దిశానిర్దేశం చేశారు. ఆధునిక భారత నిర్మాణం కోసం పరితపించారు. లక్ష్యసాధనలో ఎన్ని ఆటంకాలు ఎదురైనా గమ్యం చేరే వరకు విశ్రమించవద్దని పిలుపునిచ్చారు. వివేకానంద స్ఫూర్తితో వికసిత్ భారత్ నిర్మాణానికి కృషిచేద్దాం. ఆధ్యాత్మిక వేత్త స్వామి వివేకానంద జయంతి సందర్భంగా అందరికీ జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు.

**నారా లోకేష్,**
విద్య, ఐటి శాఖల మంత్రి



# అమరావతి మండలం కర్లపూడిలో ల్యాండ్ పూలింగ్ ప్రక్రియ ప్రారంభించిన మంత్రి నారాయణ





**అమరావతి/పల్నాడు జిల్లా, (రాజధాని వార్తలు):** స్థానిక ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్‌తో కలిసి రైతుల నుంచి అంగీకార పత్రాలు స్వీకరించిన మంత్రి. కర్లపూడి – లేమల్లె గ్రామంలో 2654 ఎకరాలకు ల్యాండ్ పూలింగ్ నోటిఫికేషన్ జారీ చేసిన కాంపిటెంట్ అథారిటీ. ల్యాండ్ పూలింగ్ కొరకు కర్లపూడి వచ్చిన మంత్రి నారాయణ, ఎమ్మెల్యే ప్రవీణ్‌కు ఘన స్వాగతం పలికిన రైతులు. తమ గ్రామాన్ని ల్యాండ్ పూలింగ్ కు ఎంపిక చేసినందుకు సీఎం చంద్రబాబు, మంత్రి నారాయణకు ధన్యవాదాలు తెలిపిన రైతులు. ఇప్పటి వరకూ మొత్తం 7 గ్రామాలకు గాను 4 గ్రామాల్లో ప్రారంభమైన ల్యాండ్ పూలింగ్ ప్రక్రియ. పూలింగ్ ప్రక్రియ ప్రారంభమైన వెంటనే 65 మంది 354 ఎకరాలకు అంగీకార పత్రాలు అందించిన రైతులు. రైతులు అడిగిన వెంటనే కర్లపూడి ప్రధాన రహదారి నిర్మించేందుకు హామీ ఇచ్చిన మంత్రి.

నారాయణ, మంత్రి కామెంట్స్

గతంలో ఎన్నికలకు ఏడాది ముందే అమరావతి నిర్మాణ పనులు ప్రారంభించాం. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం రాజధానిపై మూడు ముక్కలాటతో రైతులను ఇబ్బంది పెట్టింది. ప్రస్తుతం 55 వేల కోట్ల మేర పనులు వేగంగా జరుగుతున్నాయి. అమరావతిలో ఎకనమిక్ యాక్టివిటీ పెరిగితే భూమి విలువ పెరుగుతుందని సీఎం చెప్పారు. ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ సిటీ, ఇన్నర్ రింగ్ రోడ్,రైల్వే ట్రాక్ కొరకు భూసేకరణకు వెళ్తే రైతులు నష్టపోతారని ల్యాండ్ పూలింగ్‌కి వెళ్ళాం. మొదటి రోజే ఎండ్రాయిలో 300 ఎకరాలు, పెదమద్దూరులో 400 ఎకరాలు ఇచ్చారు. కర్లపూడిలో 1800 ఎకరాలకుగాను గంటలోనే 354 ఎకరాలు ల్యాండ్ పూలింగ్‌కు ఇచ్చిన రైతులకు ధన్యవాదాలు. రైతులు అడిగినట్లు 3 ఏళ్లలో ఖచ్చితంగా అభివృద్ధి పనులు పూర్తి చేస్తాం.

# బహుముఖ అభివృద్ధికి కేంద్రంగా మన ప్రజారాజధాని అమరావతి

## - ఏపిసిఆర్‌డిఏ కమిషనర్ కె.కన్నబాబు





**విజయవాడ, (రాజధాని వార్తలు):** విజయవాడ ఏ కన్వెన్షన్ సెంటర్‌లో మూడు రోజులపాటు నిర్వహించిన “క్రెడాయ్ 11వ ప్రాపర్టీ షో”ను చివరి రోజైన ఆదివారం్రాజ=ణూ కమిషనర్ కె.కన్నబాబు సందర్శించారు. ప్రాపర్టీ షోలో పలు స్టాళ్లను సందర్శించిన అనంతరం్రాజ=ణూ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్ మినియేచర్ మోడల్‌ను కమిషనర్ సందర్శించి మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర పురపాలక & పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డా.పొంగూరు నారాయణ సూచనల మేరకు రాజధాని అమరావతిలో వేగంగా నిర్మాణ పనులు జరుగుతున్నాయని అన్నారు. బహుముఖ అభివృద్ధికి కేంద్రంగా మన ప్రజారాజధాని అమరావతిని నిర్మిస్తున్నామని, అమరావతిని వివిధ రంగాలలో పెట్టుబడులకు కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. ్రూా మోడల్, జాయింట్ డెవలప్మెంట్ మోడల్ అనుసరిస్తూ అమరావతిలో పలు ప్రాజెక్టులను నిర్మించేలా విస్తృత ప్రణాళికలు రూపొందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. క్రెడాయ్ ప్రాపర్టీ షో ద్వారా రియల్ ఎస్టేట్ డెవలపర్లు, ప్రమోటర్స్, భవన నిర్మాణంలోని తదితర రంగాల వారు కలసి పనిచేసే అవకాశం లభించిందన్నారు. ప్రస్తుతం రాజధాని అమరావతిలో కోట్లాది రూపాయల మేర నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం.. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే రియల్ ఎస్టేట్, భవన నిర్మాణ రంగానికి విస్తృతంగా ప్రోత్సాహం అందిస్తోందన్నారు. రియల్ ఎస్టేట్ రంగం చూపించే ప్రభావంతో ఆర్థికవృద్ధి, అనుబంధ రంగాల వృద్ధి సాధ్యమవుతుందన్నారు. లక్షలాది మందికి ఉపాధి కల్పించే రంగం ఈ రంగమేనన్నారు. ఈ రంగానికి APCRDA నుంచి ఊతం అందించేలా కృషి చేస్తామన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో, రాజధాని అమరావతిలో భవన నిర్మాణరంగానికి విస్తృత ప్రోత్సాహం అందించేలా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందన్నారు.

“క్రెడాయ్ ప్రాపర్టీ షో”లో ప్రదర్శించిన 3డి మినియేచర్ మోడల్ ద్వారా “అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్ నమూనాలో ఐకానిక్ అసెంబ్లీ, హైకోర్టు, GAD టవర్, ్రూణ టవర్లు, తదితర ప్రభుత్వ కార్యాలయాలను, ప్రభుత్వ అధికారులు, మంత్రులు, న్యాయమూర్తులు, AIS అధికారులు, ప్రిన్సిపల్ సెక్రటరీలు, నాన్ గెజిటెడ్ అధికారుల నివాస సముదాయాలను ప్రదర్శనకు ఉంచామన్నారు. అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్‌లో నిర్మిస్తున్న భవనాల గురించి ఈ మోడల్ ద్వారా ప్రజలకు మరింత అవగాహన, సమాచారం కల్పిస్తున్నామన్నారు.

# తమ్ముడు లోకేష్ కోసం అన్నగా ఇచ్చిన మాట నెరవేర్చిన పవన్ కళ్యాణ్

**- వడ్డేశ్వరం ఎస్టీ కాలనీకి విద్యుత్ సదుపాయం - ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవతో కొన్ని రోజుల్లోనే సమస్యకు పరిష్కారం : ఏపిఎంఎస్ఐడిసి ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు**

**తాడేపల్లి మండలం, వడ్డేశ్వరం, (రాజధాని వార్తలు):** గత నెలలో ఇప్పటం గ్రామ సందర్శన సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో వడ్డేశ్వరం గ్రామానికి చెందిన ఎస్టీ కాలనీ వాసులు నిర్మలమ్మ, సాంబయ్యలు తమ కాలనీకి ఇప్పటి వరకు విద్యుత్ సదుపాయం లేకపోవడం వల్ల ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వచ్చారు. వెంటనే స్పందించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆయన ఆదేశాల మేరకు నిర్మలమ్మ నివాసానికి విద్యుత్ మీటర్‌ను ఏర్పాటు చేయడమే కాకుండా, కాలనీ వాసులు మరియు పరిసర ప్రాంత ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నడక దారిలో ఆటంకం లేకుండా విద్యుత్ సరఫరా అందించే విధంగా అవసరమైన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ క్రమంలో వడ్డేశ్వరం ఎస్టీ కాలనీని సందర్శించిన APMSIDC ఛైర్మన్ & జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇంచార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు, ఎన్‌డిఏ కూటమి నాయకులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మలమ్మ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి, మంగళగిరి శాసన సభ్యులు & మంత్రి నారా లోకేష్‌కి, స్థానిక నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాలనీ వాసులు విద్యుత్ సదుపాయం కల్పించడంతో ఎంతో హర్షం వ్యక్తం చేశారు. అనంతరం, చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ....ఎన్నికల్లో ఇచ్చిన మాటకు కట్టుబడి ఇప్పటం గ్రామమునకు చెందిన ఇండ్ల నాగేశ్వరమ్మ ఇంటికి స్వయంగా విచ్చేసి, ఆమెను పరామర్శించడమే కాకుండా, ఆమె కుటుంబానికి ఆర్థిక భరోసాని అందించిన విషయం మనకందరికీ తెలిసిందే. అదే, పర్యటనలో భాగంగా మార్గమధ్యలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ని వడ్డేశ్వరం గ్రామమునకు చెందిన నిర్మలమ్మ కలిసి ఆమె సమస్యను తెలుపగా, తక్షణమే స్పందించిన ఆయన, ఆమె సమస్యను పరిష్కరిస్తూ ఇక్కడ నివసిస్తున్న ప్రజల కుటుంబాలలో వెలుగులను నింపారు. నారా లోకేష్ పవన్ కళ్యాణ్‌ని ఎప్పుడూ 'అన్న' అని ఆత్మీయంగా పలకరిస్తారు. ఆ అన్న – తమ్ముడి అనుబంధానికి నిదర్శనంగానే, తమ్ముడి నియోజకవర్గమైన మంగళగిరికి పవన్ కళ్యాణ్ పర్యటనకు వచ్చిన సందర్భంగా ప్రజలు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకు రాగానే, తమ్ముడి నియోజకవర్గంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉండకూడదన్న సంకల్పంతో, సమస్యను తక్షణమే పరిష్కరించి ప్రజలకు భరోసా కల్పించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరియు స్థానిక మంగళగిరి శాసనసభ్యులు & మంత్రి నారా లోకేష్ నెరవేరుస్తూ, ప్రజలకు సుపరిపాలన అందించే దిశగా అభివృద్ధి కార్యక్రమాలతో పాటుగా ఇలాంటి స్వయం సహాయక చర్యలతో ప్రజల సమస్యలను తమదైన శైలిలో పరిష్కరిస్తూ, పేదప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్న విధానం ఎంతో గర్వకారణం మరియు నాయకులకు, కార్యకర్తలకు స్ఫూర్తిదాయకం అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మీవీజ జనసేన పార్టీ ఉపాధ్యక్షులు సాధు చంద్రశేఖర్, తాడేపల్లి మండల జనసేన పార్టీ అధ్యక్షులు సామల నాగేశ్వరరావు, తాడేపల్లి మండల టీడీపీ నాయకులు కాట్రగడ్డ మధుసూదన్ రావు, తాడేపల్లి మండల జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి లాల్ చంద్, తాడేపల్లి మండల జనసేన పార్టీ యువజన అధ్యక్షులు తిరుమలశెట్టి నరసింహారావు, వడ్డేశ్వరం గ్రామ టీడీపీ అధ్యక్షుడు బాబు, చీణా కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హైవే నిర్మాణంలో ప్రపంచ రికార్డులు గర్వకారణం

**- బీకేవీకి అమరావతి-బెంగుళూరు కారిడార్ పేరు పెట్టండి: సీఎం చంద్రబాబు - సీఎం చంద్రబాబు నాయకత్వంలో వేగంగా పనులు - చంద్రబాబు తన జీవితాన్ని ప్రజా శ్రేయస్సుకు అంకితం చేశారు : కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ - బీకేవీ గిన్నీస్ రికార్డు వర్చువల్ కార్యక్రమానికి వర్చువల్‌గా హాజరైన సీఎం, కేంద్రమంత్రి**

**అమరావతి, (రాజధాని వార్తలు):** కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ నాయకత్వంలో రహదారుల నిర్మాణంలో ప్రపంచ స్థాయిలో రికార్డులను సాధించటం గర్వకారణమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. బెంగుళూరు– విజయవాడ ఎకనామిక్ కారిడార్‌లో నాలుగు గిన్నీస్ రికార్డులు సాధించడంపై సత్యసాయి జిల్లాలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ వర్చువల్‌గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ...'మంత్రులు, కార్యదర్శులు, జిల్లా కలెక్టర్ల అందరితో కలిసి ఈ ఉమ్మడి విజయంలో వర్చువల్‌గా పాల్గొంటున్నాం. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ పనిచేసే వేగం, సామర్థ్యం దేశంలో అందరికీ పరిచయమే. రాజ్ పథ్ ఇన్ ఫ్రా కామ్ సంస్థను కూడా ప్రత్యేకంగా అభినందిస్తున్నాను. వేగంగా అత్యంత పొడవైన బిటుమిన్‌తో కూడిన 6 లేన్ల జాతీయ రహదారిని వేగంగా నిర్మించి గిన్నిస్ రికార్డును సాధించారు. 10,655 మెట్రిక్ టన్నుల బిటుమిన్ కాంక్రీట్ నిరంతరాయంగా వేస్తూ మరో ప్రపంచ రికార్డు సాధించారు. జనవరి 6 నుంచి 11 వరకూ ఏక బిగిన 52 కిలోమీటర్ల మేర 6 లేన్ కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మించారు. అలాగే 84.4 కిలోమీటర్ల నాలుగు లేన్ల రహదారిని నిర్మించిన రికార్డును తిరగరాశారు. గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ ప్రెస్‌వేలు 10 వేల కిలోమీటర్ల మేర వేగంగా చేపడుతున్నారు. అమరావతి నుంచి బెంగుళూరు కు నేరుగా రోడ్డును వేయాలని నిర్ణయించాం. కొత్తగా నిర్మిస్తున్న ఈ కారిడార్‌కు అమరావతి బెంగుళూరు రోడ్డుగా దీనిని పేరు పెట్టాలని కోరుతున్నాను. బృందంగా పనిచేసి విజయం సాధించిన అందరికీ అభినందనలు తెలియచేస్తున్నాను' అని సీఎం అన్నారు.

**నేషనల్ హైవే ప్రాజెక్టులు చేపట్టేందుకు ఏపీ నుంచి పూర్తి సహకారం : కేంద్రమంత్రి**

భగవాన్ సత్యసాయి ఆశీర్వాదంతో బెంగళూరు–విజయవాడ కారిడార్ నిర్మాణంలో ప్రపంచ రికార్డులను సాధించగలిగామని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ పేర్కొన్నారు. 'సత్యసాయి జిల్లాలో బెంగుళూరు–విజయవాడ ఎకనామిక్ కారిడార్ నిర్మాణంలో 4 గిన్నీస్ రికార్డులు సాధించటంపై అందరికీ అభినందనలు తెలియజేస్తున్నా. ఎక్కడా నాణ్యతలో రాజీ లేకుండా వేగంగా జాతీయ రహదారుల నిర్మాణం చేపట్టేందుకు నిరంతరం కృషి చేస్తున్నాం. కొత్త ఆవిష్కరణల ద్వారా జాతీయ రహదారుల నిర్మాణం చేపట్టేందుకు ప్రయత్నం చేస్తున్నాం. వరిగడ్డి ద్వారా బిటుమిన్ తయారీకి సంబంధించి కొత్త ఆవిష్కరణ చోటు చేసుకుంది. దానిని ఉపయోగించటంలో ఏపీ కూడా భాగస్వామి కావాలని కోరుతున్నాను. నైపుణ్యం, ఆవిష్కరణలు, మేధోపరమైన ఆలోచనలు నాణ్యత పెంచి వ్యయాన్ని తగ్గించాలి. అదే సమయంలో పర్యావరణాన్ని కాపాడుతూ కాలుష్య రహిత విధానాలు అవలంబించాల్సి ఉంది. అందుకే జాతీయ రహదారుల సంస్థలో ఈ గిన్నీస్ వరల్డ్ రికార్డులను సాధించగలిగాం.

**నిరంతరం అభివృద్ధి, విజన్ దిశగానే చంద్రబాబు ఆలోచనలు**

ఏపీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో వేగంగా పనులు చేపట్టేందుకు ఆస్కారం కలిగింది. జాతీయ రహదారుల ప్రాజెక్టులను చేపట్టేందుకు పూర్తి సహకారం ఏపీ ప్రభుత్వం నుంచి అందుతోంది. వాస్తవానికి ఈ కార్యక్రమంలో స్వయంగా పాల్గొనాల్సి ఉన్నా వివిధ కారణాల వల్ల ప్రత్యక్షంగా హాజరు కాలేక పోయాను. ప్రస్తుతం భారత్ అత్యంత వేగంగా ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థ, రవాణా వ్యయాన్ని గణనీయంగా తగ్గించాల్సి ఉంది.

రవాణా వ్యయం 9 శాతం కంటే తక్కువగా పరిమితం అయ్యేలా మనం అంతా పనిచేయాల్సి ఉంది. లాజిస్టిక్స్ వ్యయం తగ్గటం ద్వారా మెరుగైన ఫలితాలను, వృద్ధిని సాధిం చేందుకు వీలు కలుగుతుంది. బెంగుళూరు–విజయవాడ మార్గం లో ప్రయాణ సమయం కూడా గణనీయంగా తగ్గుతుంది. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన ప్రతిపాదనల్ని ఆమోదిం చేందుకు మేం సర్వదా సిద్ధం. ముఖ్యమంత్రి చంద్రబాబు తన జీవితాన్ని ప్రజల శ్రేయస్సు కోసం, రాష్ట్ర అభివృద్ధికి అంకితం చేస్తూ పనిచేస్తారు. నిరంతరం అభివృద్ధి, విజన్ దిశగానే ఆయన ఆలోచనలు ఉంటాయి. రికార్డులను సాధించటంలో సహకరిం చిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు ధన్యవాదాలు తెలియచే స్తున్నాను' అని నితిన్ గడ్కరీ అన్నారు.

# మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంది

**- రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్**




**గుంటూరు, (రాజధాని వార్తలు):** మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేదుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. సోమవారం నల్లపాడు రోడ్డులో రెడ్డి కాలేజీ సమీపంలో జరుగుతున్న సరస్ మేళా అఖిలభారత డ్వాక్రా బజార్‌ను రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సందర్శించారు. మేళాలో హ్యాండ్లూమ్ వస్త్రాలు, క్యాండీ క్రాఫ్ట్సను పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. మాడుగుల హల్వాను రుచి చూశారు. మహారాష్ట్ర కోల్హాపూర్ హ్యాండ్ మేడ్ చెప్పులను, త్రిపుర బ్యాంబోతో తయారుచేసిన ఫ్లవర్ బొకేలు, జ్యువెలరీ బాక్సులు, ఒడిస్సా అల్లికలతో తయారు చేసిన వెదురు ఉత్పత్తులు, టెర్రకోట మట్టితో తయారుచేసిన వంట పాత్రలు, వాటర్ బాటిల్స్ ఇతర వస్తువులను పరిశీలించి నాణ్యత బాగుందని ప్రశంసించారు. పలు వస్తువులు కొనుగోలు చేశారు. స్వయం సహాయక సంఘాల మహిళలు తయారుచేసిన ఉత్పత్తులకు ఇటువంటి డ్వాక్రా బజార్ ద్వారా ప్రభుత్వం మెరుగైన మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తుందన్నారు. మినీ భారత్‌గా దేశంలోని అన్ని రకాల సంప్రదాయ సాంస్కృతిక వస్తువులు అందుబాటులో ఉన్న సరస్ మేళాను ప్రతి ఒక్కరూ సందర్శించి, మహిళలు స్వయంగా తయారుచేసిన వస్తువులను కొనుగోలు చేసి ఆదరించాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సరఫరాల అధికారి కోమలి పద్మ, డిఆర్డిఏ పిడి విజయలక్ష్మి, డి.ఎస్.పి భానోదయ తదితరులు పాల్గొన్నారు.


# టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా వివేకానంద జయంతి వేడుకలు




**మంగళగిరి, (రాజధాని వార్తలు):** తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నేడు స్వామి వివేకానంద జయంతి (జాతీయ యువజన దినోత్సవం) వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ, పార్టీ నేతలు పర్చూరి కృష్ణ తదితరులు పాల్గొని వివేకానందుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏపీటీఎస్ ఛైర్మన్ మన్నవ మోహన్ కృష్ణ మాట్లాడుతూ.. స్వామి వివేకానంద బోధనలు నేటి తరానికి దిక్సూచి వంటివని పేర్కొన్నారు. "లేవండి, మేల్కొనండి, గమ్యం చేరే వరకు విశ్రమించకండి" అన్న వివేకానందుడి నినాదం ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని, యువత తమ శక్తిని దేశాభివృద్ధికి మళ్లించాలని ఆయన పిలుపునిచ్చారు. చికాగోలో జరిగిన సర్వమత సమ్మేళనంలో భారతీయ సంస్కృతి, హిందూ ధర్మం యొక్క గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన ఘనత వివేకానందుడిదేనని కొనియాడారు. యువత వ్యసనాలకు దూరంగా ఉండి, వివేకానందుడు ఆశించినట్లుగా క్రమశిక్షణ, నైతిక విలువలతో కూడిన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని కోరారు.

# భారత్‌లో పెరుగుతున్న కొలొరెక్టల్ క్యాన్సర్ ముప్పు


**- అప్రమత్తతే ప్రధాన రక్షణ కవచం : డాక్టర్ ముద్దం రమేష్ బాబు**



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** భారతదేశంలో మారుతున్న ఆహారపు అలవాట్లు, కూర్చునే జీవనశైలి మరియు వ్యాయామం లోపం కారణంగా కొలొరెక్టల్ క్యాన్సర్ (పెద్దప్రేగు క్యాన్సర్) కేసులు ఆందోళనకరంగా పెరుగుతున్నాయని నెల్లూరు మెడికవర్ హాస్పిటల్స్ ప్రముఖ సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ ముద్దం రమేష్ బాబు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా క్యాన్సర్ మరణాలకు రెండో ప్రధాన కారణంగా ఉన్న ఈ వ్యాధి, ప్రస్తుతం భారత్‌లో ఏడవ అత్యంత సాధారణ క్యాన్సర్‌గా మారిందని ఆయన పేర్కొన్నారు. గణాంకాల ప్రకారం, భారత్‌లో ప్రతి లక్ష మందిలో సగటున 4.2 మంది కొలొరెక్టల్ క్యాన్సర్ బారిన పడుతున్నారు. 2020లో సుమారు 60,000 కొత్త కేసులు నమోదు కాగా, 2040 నాటికి ఈ సంఖ్య 1.1 లక్షలకు చేరుకునే అవకాశం ఉందని అంచనాలు సూచిస్తున్నాయి. గతంలో 50 ఏళ్లు దాటిన వారిలో మాత్రమే ఎక్కువగా కనిపించిన ఈ క్యాన్సర్, ఇప్పుడు 30 నుంచి 45 ఏళ్ల మధ్య వయసున్న యువతలో కూడా 15ఉ20 శాతం వరకు గుర్తించబడటం ఆందోళన కలిగించే అంశమని డాక్టర్ రమేష్ బాబు తెలిపారు. మలవిసర్జన అలవాట్లలో మార్పులు, మలంలో రక్తం కనిపించడం, తరచూ మలబద్ధకం లేదా విరేచనాలు, అకస్మాత్తుగా బరువు తగ్గడం, అలసట వంటి లక్షణాలను సాధారణ పైల్స్ లేదా గ్యాస్ సమస్యలుగా భావించి నిర్లక్ష్యం చేయరాదని ఆయన హెచ్చరించారు. పీచు పదార్థాలు తక్కువగా ఉన్న ఆహారం, రెడ్ మీట్ అధికంగా తీసుకోవడం, ధూమపానం, మద్యపానం మరియు శారీరక వ్యాయామం లేకపోవడం ఈ వ్యాధికి ప్రధాన కారణాలుగా ఉన్నాయని వివరించారు. మెడికవర్ హాస్పిటల్స్‌లో అందుబాటులో ఉన్న కొలొనోస్కోపీ వంటి ఆధునిక స్క్రీనింగ్ పరీక్షల ద్వారా క్యాన్సర్‌ను తొలి దశలో గుర్తిస్తే, లాపరోస్కోపిక్ సర్జరీల సహాయంతో పూర్తిగా నయం చేసే అవకాశాలు ఉన్నాయని ఆయన తెలిపారు. సరైన సమయంలో స్క్రీనింగ్ చేయించుకోవడం ద్వారా కొలొరెక్టల్ క్యాన్సర్ మరణాలను 70 శాతం వరకు తగ్గించవచ్చని, ప్రజలు అప్రమత్తంగా ఉండి ముందస్తు పరీక్షలు చేయించుకోవాలని డాక్టర్ రమేష్ బాబు పిలుపునిచ్చారు.















# ఇఫ్కో కిసాన్ సెజ్‌లో పరిశ్రమల వెల్లువ

**- బుచ్చిరెడ్డి పాళెం మండలం నాగాయగుంట పంచాయతీలో రూ. 70 లక్షలతో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు - ఎన్నికల సందర్భంగా చేసిన ప్రతి హామీ నెరవేరుస్తున్నాం - ప్రజా అవసరాలు తీర్చే మంచి ప్రభుత్వం మాది - కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇఫ్కో కిసాన్ సెజ్‌లో పరిశ్రమల స్థాపనకు పారిశ్రామికవేత్తలు ఆసక్తి చూపుతున్నారు - ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**






**నెల్లూరు, (రాజధాని వార్తలు):** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఐటీ మంత్రి నారా లోకేష్‌ల కృషి ఫలితంగానే ఇఫ్కో కిసాన్ సెజ్ టాటా గ్రూప్ 6 వేల 675 కోట్లతో పవర్ ప్లాంట్ పెట్టేందుకు ముందుకు వచ్చింది అన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. బుచ్చిరెడ్డి పాలెం మండలం నాగాయగుంట పంచాయతీలో దాదాపు 70 లక్షలతో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొనందుకు విచ్చేసిన వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ కుటుంబ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన 20 నెలల్లో నాగాయగుంటలో గ్రామంలో 30 లక్షల 50 వేల వ్యయంతో తాగునీటి వసతి కల్పించే పైప్ లైన్, మరో 15 లక్షల ఉపాధి హామీ నిధులతో సీసీ రోడ్లతో పాటు జల్ జీవన్ మిషన్ ద్వారా మరో 9 లక్షలు, జడ్పీ నుంచి 5 లక్షలు గ్రామాభివృద్ధికి వెచ్చించామన్నారు. అలాగే 15 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులు (ఉపాధి హామీ పథకం) సిమెంట్ రోడ్లకు కేటాయించామన్నారు. కొత్త కొండూరు పాలెంలో 15 లక్షలు సాగునీటి కొరకు బావి మంజూరు చేయించి రైతులకు సాగునీటి అవసరాలు తీర్చమన్నారు. నాగయ్యగుంట పంచాయతీ పరిధిలో సీఎంఆర్ఎఫ్ కింద 5 లక్షలు మంజూరు చేయించి అనారోగ్య బాధితులను ఆదుకున్నామన్నారు. గత ప్రభుత్వ హయాంలో తట్టెడు మట్టికి నోచుకుని నాగాయగుంట పంచాయతీలో కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చాక ఇప్పటి వరకు దాదాపు 70 లక్షలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామంటే అది కూటమి ప్రభుత్వ నిబద్ధతగా అభివర్ణించారు. పంచాయతీ భవన నిర్మాణానికి 32 లక్షల రూపాయల ప్రతిపాదనలతో మంజూరు కొరకు జిల్లా కలెక్టర్ గారికి పంపించడం జరిగిందని నిధులు మంజూరయ్యాక పంచాయతీ భవన నిర్మాణానికి ప్రారంభోత్సవం చేస్తామన్నారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సహకారంతో 8 కోట్లతో బుచ్చిరెడ్డి పాలెం రహదారి విస్తరణ చేపట్టనున్న విషయాన్ని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ప్రస్తావించారు. ఇఫ్కో కిసాన్ సెజ్‌లో ఇటీవలే 6 వేల 675 కోట్లతో టాటా పవర్ ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం అనుమతులుచ్చింది. 200 ఎకరాలు కూడా కేటాయించిందన్నారు. టాటా పవర్ ప్లాంట్ ఏర్పాటుతో ప్రత్యక్షంగా 1000 మందికి ఉద్యోగాలు దక్కనున్నాయన్నారు. అనంతరం 20 నెలల కూటమి పాలనలో అమలు చేసిన దీపం 2, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, స్త్రీ శక్తి, మత్స్యకార సేవలో సంక్షేమ పథకాలు తదితర సంక్షమ పథకాల గురించి ఆమె ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో బుచ్చి అగ్రికల్చర్ బ్యాంక్ చైర్మన్ ఏటూరి శివరామకృష్ణారెడ్డి, సాగునీటి సంఘం అధ్యక్షుడు బత్తల హరికృష్ణ, చేనేత సంఘ నాయకులు కె వి శేషయ్య, స్థానిక టిడిపి నాయకుడు చెంచయ్య, చందు, నారాయణ, హజరతయ్య మరియు జనసేన బిజెపి నాయకులు చప్పిడి శ్రీనివాసులు, చిలక మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు పాపాలు.. రైతుల పాలిట శాపాలు...కాకాణి










**నెల్లూరు, (రాజధాని వార్తలు):** రాయలసీమ ఎత్తిపోతల పథకం నిలిపియడం వల్ల నెల్లూరు జిల్లాకు జరిగే నష్టాలను, సోమశిల జలాశయం పరిస్థితిని, రైతుల దుస్థితి ని సోమశిల జలాశయం దగ్గరికి వెళ్లి పరిశీలించి, వివరించడానికి మాజీ మంత్రివర్యులు మరియు జిల్లా పార్టీ అధ్యక్షులు డాక్టర్ కాకాని గోవర్ధన్ రెడ్డితో పాటు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జులు అందరూ సిద్ధపడటంతో ఉదయం నుండి పోలీసులు అందరికీ నోటీసులు ఇచ్చి హౌస్ అరెస్ట్ చేయడం జరిగింది. కాకాని గోవర్ధన్ రెడ్డి ఇంటికి చేరుకున్న ఎమ్మెల్సీ మరియు నెల్లూరు సిటీ ఇంచార్జ్ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని, మాజీ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్యని ఇతర నాయకులను బయటకు వెళ్ళకుండా అడ్డుకున్న పోలీసులు. పోలీసులకు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు తీవ్రస్థాయిలో తోపులాట, వాగ్వాదం చోటు చేసుకోవడంతో ఉద్రిక్త పరిస్థితులు. నెల్లూరులోని మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి నివాసం వద్ద హైటెన్షన్ వాతావరణం.

**సోమశిల రిజర్వాయర్ సందర్శనకు పిలుపునిచ్చిన వైసిపి**

వైసీపీ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో సోమశిలకు వెళ్లేందుకు సిద్ధమైన నియోజకవర్గ ఇన్చార్జిలు, వైసీపీ శ్రేణులు. సందర్శనకు అనుమతి లేదంటూ ఉదయం నుంచి వైసీపీ నేతలు హౌస్ అరెస్ట్ చేసిన పోలీసులు. కోవూరు మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డితో పాటు ఎమ్మెల్సీ పర్వత్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, నెల్లూరు రూరల్ ఇంచార్జ్ ఆనం విజయ్ కుమార్ రెడ్డి హౌస్ అరెస్ట్. జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డిని సైతం హౌస్ అరెస్ట్ చేసేందుకు ఆయన నివాసానికి భారీగా చేరుకున్న పోలీసులు. పోలీసులు వచ్చారన్న సమాచారం తెలుసుకొని కాకాని నివాసానికి భారీగా చేరుకున్న వైసీపీ శ్రేణులు. వేల మంది పోలీసులు వచ్చినా సోమశిల జలా శయ సందర్శనకు వెళ్లి తీరతామని మాజీమంత్రి కాకాణి ప్రక టన. అడ్డుకునేందుకు ప్రయత్నించిన పోలీసులతో వైసిపి నేతలు తీవ్రవాగ్వాదం. పోలీసులను తోసుకొని వెళ్లేందుకు ప్రయత్నం. పోలీసులు అడ్డుకోవడంతో రోడ్డు మీద బైఠాయించి నిరసన తెలిపిన మాజీ మంత్రి కాకాని, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులపై అత్యుత్సాహం ప్రదర్శించిన పోలీసులను అడ్డుకొని గట్టిగా హెచ్చరించిన కాకాణి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులపై చేయి చేసుకున్న పోలీసులపై కేసు నమోదు చేసి వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేసిన కాకాణి. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ వ్యవహా రంలో సీఎం చంద్రబాబు నాటకం బయటపడింది. అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి ప్రకటనతో రాష్ట్ర రైతాంగానికి ఉన్న అనుమానాలు పటాపంచలు అయ్యాయి. సీఎం చంద్రబాబు నాయుడు ఉద్దేశపూర్వకంగానే రైతాంగానికి ద్రోహం చేస్తూ రాయలసీమ ఎత్తిపోతల పథకానికి మంగళం పాడాడు. రాజశేఖర్ రెడ్డి బతికున్న సమయంలో శ్రీశైలం నుంచి సముద్రం పాలవు తున్న నీటిని సమర్ధవంతంగా వినియోగించుకునేందుకు చర్యలు తీసుకున్నారు. పోతిరెడ్డి పాలెం హెడ్ రెగ్యులేటర్ నుంచి 44 వేల క్యూసెక్కులు నీటిని తీసుకునే అవకాశం కలిగింది. తద్వారా సోమశిల ప్రాజెక్టు, కండలేరు, గాలేరు నగరి, హంద్రీనీవాతో పాటు రాయలసీమ నెల్లూరు జిల్లాలకు సంపూర్ణంగా సాగునీరు అందింది. రాష్ట్ర విభజన జరిగిన తర్వాత తెలంగాణ ప్రభుత్వం ఇష్టానుసారంగా వ్యవహరిస్తుంది. కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి సామర్థ్యం పెంచడంతోపాటు.. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టారు. ఓటుకు నోటు కేసులో చంద్రబాబు అడ్డంగా బుక్ అవడంతో.. తెలంగాణ నుంచి ఆంధ్రకు వచ్చారు. చంద్రబాబు జుట్టు తెలంగాణ చేతిలో ఉండడంతో వారు చేసే దౌర్జన్యాలను ఆపే ధైర్యం చంద్రబాబుకు లేకుండా పోయింది. పోతిరెడ్డి పాలెం హెడ్ రెగ్యులేటర్ ద్వారా 44 వేల క్యూసెక్కులు నీరు కావాలంటే నీటిమట్టం 8800 అడుగులకి పెరగాల్సి ఉంది. ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం రోజుకు 8 టీఎంసీల నీటిని దౌర్జన్యంగా తీసుకుంటుంది. రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను గుర్తించిన జగన్ రాయలసీమ నెల్లూరు ప్రాంత రైతుల సాగు తాగునీటి కోసం రోజుకి 3 టీఎంసీల నీటిని తీసుకునేందుకు రాయలసీమ ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టారు. తెలుగు రాష్ట్ర ప్రజలు అన్నదమ్ముల్లా ఉండాలని జగన్ సంకల్పించారు. రెండు రాష్ట్ర ప్రజలకు సమాన హక్కు ఉందని చెప్పారు. రాయలసీమ ఎత్తిపోతల పథకానికి జగన్మోహన్ రెడ్డి నిధులు కేటాయించి పనులు ప్రారంభించారు. పనులను చంద్రబాబు అర్ధాంతరంగా ఆపేసి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి అమ్ముడు పోయాడు. రేవంత్ రెడ్డితో చీకటి ఒప్పందాన్ని కుదుర్చుకొని రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను పణంగా పెట్టారు. అసెంబ్లీలో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు వాస్తవమా కాదా అనేది చంద్రబాబు చెప్పాలి. మోసపోతున్న రైతాంగానికి వైసీపీ అండగా నిలబడుతుంది. సోమశిల జలాశయ సందర్శనకు వెళుతున్న తమని హౌస్ అరెస్ట్ చేయడం దారుణం. రైతాంగ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకే సోమశిల సందర్శనకు శ్రీకారం చుట్టాం. పోలీసులను ప్రయోగించి వైసిపి కార్యకర్తలపై దౌర్జన్యం చేసి దాడులకు పాల్పడుతున్నారు. పోలీసులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తే.. భవిష్యత్తు భయంకరంగా ఉంటుందని విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి. ప్రభుత్వాన్ని తరిమికొట్టేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారు.. మా పోరాటాలని ఆపే దమ్ము ధైర్యం ప్రభుత్వానికి లేదు. రాయలసీమ ఎత్తిపోతల పథకానికి చంద్రబాబు ఉద్దేశపూర్వకంగానే చరమగీతం పాడాడు. ఈ పథకం ఆపివేయడం వల్ల రాయలసీమకే కాక నెల్లూరు జిల్లాకు, నెల్లూరు రైతులకు తీరని నష్టం జరగబోతుంది. చంద్రబాబు తీసుకున్న ఈ నిర్ణయం వల్ల సోమశిల జలాశయం పరిస్థితి, నెల్లూరు జిల్లా రైతాంగం పరిస్థితి ఎలా ఉండబోతుంది అని పరిశీలించడానికి రైతులతో కలిసి సోమశిల జలాశయం దగ్గరికి వెళ్లాలని నిర్ణయించుకోవడం జరిగింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులు, నియోజకవర్గ ఇన్చార్జులు మరియు ముఖ్య నాయకులు రైతులతో కలిసి సోమశిలకు వెళ్తే చంద్రబాబు బండారం బయటపడుతుందని పోలీసులతో కలిసి మమ్మల్ని ఆపే దుర్మార్గమైన చర్యలో భాగంగా "హౌస్ అరెస్ట్" చేయడం జరిగింది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ అసెంబ్లీ సాక్షిగా ఆన్ రికార్డుగా చంద్రబాబుతో రహస్యంగా మాట్లాడి రాయలసీమ ఎత్తిపోతల పథకం ఆపి వేయించానని చెప్పాడు. రేవంత్ రెడ్డి మాటలపై వివరణ ఇవ్వాల్సిన చంద్రబాబు ఒకసారి జగన్ ప్రభుత్వంలోనే ఆగిందని, మరోసారి 20 ఎవీజలతో ఏమొస్తుందని రకరకాల మాటలు మాట్లాడుతున్నాడు కానీ రహస్య ఒప్పందం నిజమా? అబద్ధమా? చెప్పట్లేదు. చంద్రబాబు నోటి నుండి వచ్చే మాటలు రైతులపై ఆయనకు ఉన్న అమర్యాద, వ్యతిరేకత, లెక్కలేనితనాన్ని బయటపెడుతున్నాయి. రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చేసిన వారిలో ఎక్కువమంది రాయలసీమ నుంచి వచ్చిన వారే అయినప్పటికీ వైయస్ రాజశేఖర్ రెడ్డి మాత్రమే రాయలసీమతో పాటు నెల్లూరు, ప్రకాశం జిల్లాల నీటి అవసరాలు దృష్టిలో ఉంచుకొని అనేక ప్రాజెక్టులు చేపట్టడం జరిగింది. వైయస్ రాజశేఖర్ రెడ్డి తర్వాత వ్యవసాయం గురించి, రైతుల గురించి ఆలోచన చేసి రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని అనుకున్న రైతు బాంధవుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి కాబట్టి రాయలసీమ ఎత్తిపోతల పథకం చేపట్టాడు. ఈ పథకం ద్వారా గాలేరు - నగిరి, హంద్రీనీవా, వెలుగొండ ప్రాజెక్టులతో పాటు సోమశిల, కండలేరు జలాశయాలకు నీరు తరలించి మెట్ట ప్రాంతానికి సాగునీరు, తాగునీరు అందించాలని జగన్మోహన్ రెడ్డి రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని తీసుకొస్తే దాన్ని ఆపివేస్తూ చంద్రబాబు తీసుకున్న నిర్ణయం రైతుల పాలిట శరాఘాతంగా మారనుంది. చంద్రబాబు స్వార్ధ ప్రయోజనాల కోసం రహస్య ఒప్పందాలు చేసుకుంటూ రైతుల ప్రయోజనాలు దెబ్బతీస్తున్నాడు. 2014-2019 మధ్య తెలంగాణలో కట్టిన ప్రాజెక్టులతో పాటు కొన్ని ప్రాజెక్టుల నీటి సామర్థ్యాన్ని పెంచి 777-800 అడుగులలో రోజుకు 8 టిఎంసిల నీటిని తెలంగాణ రాష్ట్రం వాడుకుంటుంది. ఈ పరిస్థితులు గమనించి రోజుకు 3 టీఎంసీల నీరు తీసుకువచ్చేలా రాయలసీమ ఎత్తిపోతల పథకం తీసుకొస్తే చంద్రబాబు రహస్య ఒప్పందం ద్వారా దానికి గండి కొట్టాడు. నెల్లూరు జిల్లాలో సోమశిల జలాశయం మీద లక్షల మంది రైతులు ఆధారపడి ఉన్నారు. వారికి చివరి రెండు తడుల నీరు ఇవ్వవలసిన అవసరం ఏర్పడితే రిజర్వాయర్‌లో నీరు లేక పంట ఎండిపోయి చేతికి రాని పరిస్థితి.

మెట్ట ప్రాంతంలో సాగునీటితో పాటు త్రాగునీటి కూడా ఇబ్బంది పడాల్సి వస్తుంది. సోమశిల జలాశయానికి రోజుకు 3 టీఎంసీల నీరు తీసుకు రాగలిగేవిధంగా జగన్మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయాన్ని తూట్లు పొడుస్తూ చంద్రబాబు తీసుకున్న నిర్ణయం రైతులకు తీరని ద్రోహం చేయడమే. చంద్ర బాబు రైతులకు ద్రోహం చేశాడని రైతులు మాట్లాడే పరిస్థితి ఏర్పడితే రైతులతో కలిసి శాంతియుతంగా సోమశిల జలాశయాన్ని సందర్శించాలని అనుకున్నాము. చంద్రబాబుకు కనువిప్పు కలిగేలా సోమశిల జలాశయం వద్దకు వెళ్లి జలాశయం పరిస్థితిని, రైతుల పరిస్థితిని తెలుసుకుందామని వెళుతుంటే పోలీసులను అడ్డుపెట్టి హౌస్ అరెస్టులు చేయించి చంద్రబాబు తన దుర్మార్గా లను బయటికి రాకుండా ఉండేందుకు ప్రయత్నిస్తున్నాడు. రైతు ద్రోహి చంద్రబాబు ఇప్పటికైనా తన స్వార్ధ ప్రయోజనాలు పక్కన పెట్టి రైతుల ప్రయోజనాల కోసం ఆలోచన చేయాలి. లేదంటే చంద్రబాబు మెడలు వంచి అయినా జిల్లాకు రావాల్సిన నీటి వాటాను సాధించుకుంటాం.

వేము శాంతియుతంగా సోమశిల ప్రాజెక్టును సందర్శించాలనుకుంటున్నాం. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడి ప్రజల గొంతు వినిపించేందుకు చేపట్టే కార్యక్రమాలకు పోలీసులను పెట్టి అడ్డుకోకుండా సహకరించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం.

# సంపాదకీయం

## పోరు వీరుల సమైక్య గానం

ఫైజ్ అహ్మద్ ఫైజ్ అంటే మెదిలే మొట్టమొదటి క్వాలిటీ ప్రేమ, విప్లవం. ప్రేమ అన్నది జీవితంలో అంతకంటే పెద్ద బాదరబందీ లేని వాడికి జీవితాన్ని రొమాంటిసైజ్ చేసుకోడానికి మాత్రం పనికి వచ్చే విషయం (మగ ఆడ మధ్య ఉండే ఎమోషన్ గురించి మాత్రమే ఇక్కడ మాట్లాడుతుంది). లేదా ఇంకొంత ఉపయోగకరంగా జీవితంలో ఒక తోడు వెతుక్కోడానికి అడుగులు వేసేవాళ్లకు అవసర మైన ఎమోషన్. కాని ఇద్దరు వ్యక్తుల మధ్య ఉండే ఈ ప్రైవేట్ ఎమోషన్‌పై పుట్టినంత కవిత్వం, సినిమాలు, కథలు మరే ఇతర ఎమోషన్ మీదా పుట్ట లేదు. అయితే ఫైజ్ గొప్పతనం ఏంటంటే ? ఒక నిర్బంధ రాజ్యంలో ఉన్నప్పుడూ, ఒక తిరుగు బాటు ప్రేరేపించే అవసరమున్న సందర్భంలో ఉన్న ప్పుడూ ఈ ప్రేమ ఎలా వ్యక్తీకరించబడుతుంది అన్నది ఆయన ఇతివృత్తం. 'ఇష్క్', 'ఇంక్విలాబ్' కలగలిపి కొత్త ఎమోషన్‌ను కను గొన్న కవి ఫైజ్ అహ్మద్. పాకిస్థాన్‌లోని సియాల్‌కోట్‌లో జన్మించిన ఫైజ్ అహ్మద్ పాకిస్థాన్ కమ్యూనిస్ట్ పార్టీకి దగ్గరగా పని చేసే 'ప్రొగ్రెసివ్ రైటర్స్ అసోసియేషన్'లో నాయకత్వ స్థానంలో పని చేసాడు. అందుకు బహుమానంగా పాకిస్థాన్ ప్రభుత్వం అతనిపై రావల్పిండి కుట్ర కేసు మోపి నాలుగేళ్లపాటు అక్రమంగా జైలులో ఉంచింది. ఆ జైలు నుండి ఎన్నో అద్భుతమైన కవితలు వెలువడ్డాయి. వాటినే మన దేశ ఆదివాసీ బడుగు వర్గాల సంక్షేమకాంక్షి ప్రొఫెసర్ జీఎన్ సాయిబాబా తాను జైలులో ఉ న్నప్పుడు తెలుగు చేశాడు. అదే ఈ పుస్తకం. జీఎన్ సాయిబాబా స్వయానా కవి. ఈ అనువాదం అతనికీ, ఫైజ్‌కూ మధ్య ఒక మమేకం వల్ల పుట్టింది. "అర్ధరాత్రి, జాబిలి, అచేతన స్థితి?/ అస్తిత్వ మంతా ఒంటరితనం సంతరించుకుంది/ దట్టమైన వృక్షాల తలల మీద/ అలసిన వెన్నెల స్వరం నిద్రపో తోంది..." ఇలా అచేతన స్థితిలో, "సమ్మో హన రాగాలలో మత్తుగొలిపించే స్వరాలు పలుకుతు న్నాయి? ఆశ, స్వప్నం, నీ సుందర వదనం" అంటూ నిస్సహాయంగా ప్రేమను పలికిస్తాడు ఫైజ్. "ప్రేయసిని కలిసే ఆనందమే కాకుండా/ ప్రపం చంలో ఇంకా ఎన్నో విషాదాలూ సౌఖ్యాలూ ఉన్నాయి/ మునపటిలానే నిన్ను ప్రేమించమని నన్ను అడగకు ప్రియా" అని వ్యక్తుల మధ్య ప్రేమను ఒక విశాలమైన విజన్ ముందు సరండర్ చేస్తాడు. హృదయానికి "మళ్లీ ఒకసారి సంభాళిం చుకునే సిద్ధాంతాన్ని ప్రభోధించు/ మరోసారి సగాన్నీ పరిచయానికి పెట్టే నిర్దయాన్నీ వదిలిపెట్టు/ రండి, ఎందుకంటే ఈ రోజు ప్రేమ కథ మొదలైంది/ ప్రేమ కథల అంతం మీద ఇప్పుడు కథనాలు వినిపిద్దాం రండి". ప్రేమ మీద కాదు, ప్రేమ కథల అంతం గురించి కథనాలు వినిపించడం అంటే ప్రేమ కోసం అర్రులు జాచే మనస్సులు నిర్బంధంలో ఎలా మూగవోతాయో హృదయాన్ని తాకే ఒక హింసను వ్యక్తీకరిస్తాడు. ఈ కవిత్వ పుస్తకంలో ఎంతో విషాదం ఉంది, ఎంతో విరహం ఉంది, ఎంతో నిరసన ఉంది, ఎంతో తిరుగు బాటు ఉంది. సాధారణంగా అనువాదాల్లో కవిత్వం గాఢతను కోల్పోతుంది. అది తప్పనిసరి. ఇక్కడ అను వాదకర్త ఆ సారం పోకుండా తెలుగులో ప్రతిబింబిం చేందుకు ప్రయత్నించాడు. ఇందులో "కొట్టు" "చంపు" "తుపాకీ పేల్చు" "గునపం దింపు" లాంటి అట్టహాస ప్రతిఘటన భాష ఉండదు. స్మూత్‌గా రోల్ అవుతున్న భాషతో ఈ స్థితిగతులను వదిలించుకోవాలి అనే ఒక తృష్ణను ప్రేరేపించే విధానం మనసుకు తెలిసిపోతుంది. సాయిబా బాకు లేని అనారోగ్యం లేదు. లివర్, పేంక్రి యాస్, గుండె, ఊపిరితిత్తులు ప్రతి అవయవం కూడా జైలు పరిస్థితులకు తల ఒగ్గి అనారోగ్యం పాల య్యాయి. కాని మనస్సు మాత్రం పటిష్టమైన ఆరోగ్యంతోనే ఉం డింది. జైలు జీవితంలో సరైన బాత్‌రూమ్ కూడా లేని పరిస్థితుల్లో, తొమ్మిదేళ్ళు ప్రతిక్షణం తాను ప్రేమించి పెళ్లి చేసుకున్న వసంత గారిని, తనఒకే పాప మంజీరాను మిస్ అవుతూనే ఉన్నారు సాయిబాబా. అనుక్షణం ఆ కఠిన పరి స్థితుల మధ్య జైలు గోడల మధ్య ఈ సమాజం కోసం తన మెదడుకు పని పెడుతూనే ఉన్నారు. జైల్లో ఉన్నప్పుడు ఎంగుగీ కవిత్వాన్ని కూడా అను వాదం చేసాడు. అలాగే "నేను చావును నిరాకరి స్తున్నా" అని తన స్వంత కవితా సంకలనం కూడా రాసాడు. ఈ పుస్తకానికి సాయిబాబా కూతురు మంజీర ముందు మాట రాసింది. ఈ కవిత్వం అంతా ఒక అనుభవం అయితే ఈ ముందు మాటలో గుండెకోత ఒక ఎత్తు. ఈ ఎమోషన్ గురించి ఇక్కడ విడదీసి రాసి దానిని పల్చబరచ కూడదు. అది పుస్తకం కొని, నిశ్శబ్దమైన గదిలో ఒంటరిగా కూర్చుని చదివి అనుభూతి పొందా ల్సిందే! ఈ పుస్తకం ఒక నిరసన, ఒక ప్రేమ కావ్యం, ఒక ప్రతిఘటన సమాహారం ఒకటే కాదు రెండు సంస్కృతుల, రెండు విభిన్న కాల సమయాల, ఇద్దరి పోరు వీరుల సమైక్య గానం!

# పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో పండగల సందర్భంగా అక్రమ జూదం కోడి పందాల నివారణకు కఠిన చర్యలు



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** విశాఖపట్నం సిటీ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు, రాబోయే పండగల నేపథ్యం లో పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో కోడి పందాలు, పేకాట, గుల్లాట తదితర అక్రమ జూద కార్యకలాపాలు జరగకుండా నివారించుటకు పెందుర్తి ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కె.వి.సతీష్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు చేపట్టడం జరిగింది. పండ గల సమయంలో కొన్ని ప్రాంతాలలో అక్రమ కార్యకలాపాలు జరగ వచ్చుననే విశ్వసనీయ సమాచారం మేరకు, నాలుగు (4) ప్రత్యేక పోలీస్ బృందాలను (స్పెషల్ టీమ్స్) ఏర్పాటు చేసి, వాటిని నలుగురు సబ్ ఇన్స్పెక్టర్లతో సూపర్వైజింగ్ చేయిస్తూ పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో నిరంతర నిఘా మరియు గస్తీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ప్రత్యేక బృందాలు కరకవాని పాలెం, ఎస్.ఆర్.పురం, చింతల గ్రహారం, లక్ష్మీపురం, చింతగట్ల, జెర్రిపోతులపాలెం, చీమలపల్లి, పొర్లుపాలెం, నారవ తదితర గ్రామాల అవుట్‌స్కర్ట్స్ ప్రాంతాలలో ప్రత్యేకంగా పర్యవేక్షణ చేపట్టాయి పోలీసుల సమర్థవంతమైన ముందస్తు చర్యలు నిరంతర గస్తీ మరియు కఠిన నిఘా కారణంగా పై ప్రాంతాలలో ఏ విధమైన కోడి పందాలు గాని, జూద కార్యకలాపాలు గాని జరగకుండా పూర్తిగా నివారించబడినవి ప్రస్తుతం పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. అక్రమ జూద కార్యకలాపాలలో పాల్గొనడం నేరమని అటువంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని ఈ సందర్భంగా పెందుర్తి పోలీసులు హెచ్చరిస్తున్నారు. ప్రజలు శాంతియుతంగా పండగలు జరుపుకోవాలని ఎలాంటి అక్రమ కార్యకలాపాలకు సహకరించకూడదని కోరడమైనది.

# గ్రౌండింగ్ అయిన ఉపాధి పనులన్నీ ఫిబ్రవరి నెలాఖరులోగా పూర్తి కావాలి : రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్





**విజయనగరం, (రాజధాని వార్తలు):** జిల్లాలో గ్రౌండింగ్ అయిన ఉపాధి పనులన్నీ ఫిబ్రవరి నెలాఖరులోగా పూర్తి కావాలని రాష్ట్ర, ఎం.ఎస్.ఎం.ఈ, సెర్ప్, ఎన్నారై శాఖామాత్యులు కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. మంత్రి కాంప్ కార్యాలయంలో ఉపాధి హామీ, పంచాయతీ రాజ్ అధికారులతో ఉపాధి పనులు పై సమీక్షంచారు.

స్మశానాలు లేని గ్రామాలకు, ఎస్.సి కాలనీలకు స్మశానాల పనులకు ప్రతిపాదనలు తయారుచేయాలని తెలిపారు. అలాగే గ్రామ పంచాయతీ భవనాలను, గోశాలలను వేగంగా పూర్తి చేసి బిల్లులను వెంటనే అప్లోడ్ చేయాలని తెలిపారు. మెటీరియల్ కపోనెంట్‌ను ఈ ఆర్థిక సంవత్సరంలో పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో డ్వామా పి.డి శారదా దేవి, పంచాయతి రాజ్ ఎస్.ఈ శ్రీనివాస్ రావు, ఏ.ఈలు, డి.ఈ లు పాల్గొన్నారు.

# సంక్రాంతి కానుకలతో పేదల ముఖాల్లో వెలుగులు : మంత్రి నారాయణ అభినందనలు





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు నగరంలోని స్టోన్ హౌస్ పేట పప్పుల వీధి నందు ఆదివారం 2222 మంది పేదలకు సరుకులు పంపిణీ చేశారు. వాళ్ళ కళ్ళలో ఆనందం చూస్తే సంతోషంగా ఉందన్నారు. మన సంక్రాంతి, మన పెద్దల పండుగ పేరుతో సేవా కార్యక్రమాన్ని ఐదేళ్ళుగా నిర్వహిస్తున్నారన్నారు. 73 లక్షలతో వాటర్ ట్యాంక్‌లకు టెండర్లు పిలిచామన్నారు. త్వర లోనే పనులు ప్రారంభిస్తామని, 2014 లోనే 5500 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. వాటిని గతప్రభుత్వం ఆపే సింది అన్నారు. వాటన్నిటినీ తిరిగి ప్రారంభించామని, పేదపిల్ల లకు చదువుని ఆస్తిగా ఇవ్వాలని సంకల్పించానని విఆర్‌సిని అంతర్జాతీయ ప్రమాణాలతో సిద్ధం చేసామన్నారు. దాతల సహకారంతో మరో 14 హై స్కూల్స్‌ని విఆర్సీ తరహాలో జూన్ కల్లా సిద్ధం చేస్తామన్నారు. వక్ఫ్ బోర్డు స్థలంలో 20 కోట్లతో మరో ఇంటర్‌నేషనల్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నాం అని ఎవరూ అడగకుండానే ఇవన్నీ చేస్తున్నా్నారు. ప్రజా సమస్యల పరి ష్కారమే మా ప్రభుత్వ లక్ష్యం అన్నారు.

# ఆటో సోదరులకు ఖాకీ చొక్కాలను పంపిణి చేసిన ఎమ్మెల్యే వంశీ





**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** 29వ వార్డు జిల్లా పరిషత్ కృష్ణ చైతన్యమఠం జంక్షన్లో 29వ వార్డు జనసేన నాయ కులు అంగటి శ్రావణకుమార్ మరియు మన్యాల శ్రీనివాస్ ఆధ్వ ర్యంలో విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని సుమారుగా 300 మంది ఆటో సోద రులకు ఖాకీ చొక్కాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆటో కార్మికులు ఎల్లప్పుడూ కూటమి ప్రభుత్వం తరపున నుండి పూర్తి సహకారం ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, 29వ వార్డులో ఉన్న ఆటో డ్రైవర్ సోదరులు పెద్దఎత్తున పాల్గొని కార్యక్ర మాన్ని విజయవంతం చేశారు. అనంతరం 29వ వార్డు జనసేన నాయకులు పాల్గొన్న ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.

# పెనుగుదురులో రెడ్డిపల్లి మెమోరియల్ ట్రస్ట్ 11వ వార్షికోత్సవం

## - సేవాభావమే నిజమైన సంపద : ఎమ్మెల్సీ రాజశేఖరం



**కరప, (రాజధాని వార్తలు):** కరప మండలం పెనుగుదురులో రెడ్డిపల్లి భాస్కర రామ్మూర్తి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ 11వ వార్షికోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికో త్సవానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ పేరాబతుల రాజ శేఖరం మాట్లాడుతూ తండ్రి స్మారకార్థంగా ట్రస్ట్‌ను స్థాపించి ప్రతినెల పేదలకు నిత్యావసర సరుకులు అందిస్తూ సేవాభావంతో ముందుకు సాగుతున్న సొసైటీ చైర్పర్సన్ రెడ్డిపల్లి నారాయణ రావును అభినందిం చారు. సమాజాభివృద్ధే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సేవాభావంతో ముందుకు రావాలని ఆయన పిలుపు నిచ్చారు. అన్నార్తులకు చేయూతనివ్వడం, పేదల సమస్యల పరిష్కారానికి కృషి చేయడమే నిజమైన సేవ అని పేర్కొన్నారు. నారాయణ రావును ఆద ర్శంగా తీసుకుని మరింత మంది సమాజ సేవలో పాల్గొనాలని సూచించారు. అనంతరం ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రామా నికి చెందిన 200 మంది పేదలకు దుస్తులు, నిత్యావసర సరుకు లను ఎమ్మెల్సీ రాజశేఖరం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, టీడీపీ కాకినాడ రూరల్ కో–ఆర్డినేటర్ పిల్లి సత్తి బాబు, బీజేపీ కాకినాడ పార్లమెంటరీ కన్వీనర్ రంభాల వెంకటే శ్వరరావు, పారిశ్రామికవేత్త తమలంపూడి వీరరాఘవరెడ్డి, వెంకన్న రాయ చౌదరి, కోటగిరి మహేంద్రబాబు, దేవు వెంకటేశ్వరరావు (వెంకన్న), బండారు మురళి, ముద్రగడ రమేష్, బోగిరెడ్డి కొండబాబు, రెడ్డిపల్లి భాస్కర్, అవినాష్, గంటా నానిబాబు, అల్లు శివ, పులవకూర మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కరపలో సంక్రాంతి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

## - కరప క్రికెట్ లీగ్‌లో ఉత్కంఠభరిత పోటీలు



**కరప, (రాజధాని వార్తలు):** మండల కేంద్రం కరపలోని స్థానిక నక్కా సూర్యనారాయణ మూర్తి జిల్లా పరిషత్ హై స్కూల్ గ్రౌండ్‌లో సంక్రాంతి వేడుకల సందర్భంగా మూడు దశాబ్దాలుగా నిర్వ హిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ టోర్నమెంట్‌కు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజరాజేశ్వరి, డాక్టర్ బోండా సూర్యరావు ముఖ్య అతిథులుగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ బోండా సూర్యరావు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దృఢత్వానికి దోహదపడటమే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో దేశ కీర్తి, ప్రతిష్టలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలి పారు. దేశాల మధ్య సత్సంబంధాలు మెరుగుపడేం దుకు కూడా క్రీడలు ఎంతగానో ఉపయోగ పడతాయని పేర్కొ న్నారు. యువత క్రీడల పట్ల అంకితభావంతో ఉండి, ఆరోగ్యకర జీవనశైలిని అలవరచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పోలిశెట్టి తాతీలు, గ్రామ సర్పంచ్ సాదే ఆశాజ్యోతి కుమార్, వైస్ ఎంపీపీ పాట్నీడి సత్య భీమేశ్వరరావు, గోన శీను, పేకేటి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం నిర్వ హించిన క్రికెట్ లీగ్ మ్యాచ్‌లు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. మారీబాయ్స్ టీమ్ వాకడపై 19 రన్స్ తేడాతో విజయం సాధిం చింది. వేలంగి–2 జట్టు కోతపేట యూత్‌పై 56 రన్స్‌తో గెలి చింది. పెద్దాపురపాడు – కేఆర్పీ 11 మధ్య జరిగిన మ్యాచ్‌లో కేఆర్పీ 11 జట్టు ఏడు వికెట్ల తేడాతో విజయాన్ని సొంతం చేసుకుంది. గురజనాపల్లి జూనియర్స్ ఫ్రెండ్స్ టీమ్ వలసపా కాలపై 14 రన్స్‌తో గెలుపొందింది. బీవీఆర్ 11 జట్టు నడకు దురు సూపర్ 11ను 30 రన్స్‌తో ఓడించింది. ఈ మ్యాచ్‌లు క్రికెట్ అభిమానులకు విశేష వినోదాన్ని అందించాయి.

# పెద్దాపురపాడులో వ్యక్తి కాలిన గాయాలతో మృతి

**కరప, (రాజధాని వార్తలు):** కరప మండలం పెద్దాపురపాడు గ్రామానికి చెందిన పోలి నాటి వినయ్ కుమార్ (44) కాలిన గాయాలతో మృతి చెందిన ఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పోలినాటి వినయ్ కుమార్ తండ్రి చిన్న గవరయ్య. ఇతని భార్య బేబీ రాణి, కుమా రుడు సిద్ధార్థ కువైట్లో నివసిస్తున్నాడు. కుమార్తె పవిత్ర (పల్లవి) తన అమ్మమ్మ ఇంటివద్ద కె.గంగవరం మండలం శివల గ్రామం లో ఉంటోంది. వినయ్ కుమార్ ఒంటరిగా తన స్వగృహంలో నివాసం ఉంటూ జనవరి 9వ తేదీ శుక్రవారం రాత్రి భోజనం అనంతరం ఇంటి తలుపులు వేసుకుని నిద్రకు ఉపక్రమించాడు. శనివారం ఉదయం వినయ్ కుమార్ స్నేహితుడు వెంకటరమణ తలుపు తెరిచి చూడగా, వినయ్ కుమార్ ఇంట్లో కాలిన గాయా లతో మృతి చెంది ఉన్నట్లు గుర్తించారు. మృతుడికి సిగరెట్ తాగే అలవాటు ఉండటంతో, సిగరెట్ వెలిగించే సమ యంలో ప్రమాదవశాత్తు లుంగీకి నిప్పు అంటుకుని ఈ ఘటన చోటు చేసుకుని ఉండవచ్చునని మృతుడి కుమార్తె పవిత్ర (పల్లవి) పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ ఫిర్యాదు ఆధారంగా కరప పోలీస్ స్టేషన్ ఎస్ఐ తోట సునీత కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నారీ నారీ నడుమ మురారి.. ఆడియెన్స్‌కు గుడ్ న్యూస్



ఈ సంక్రాంతికి వచ్చే మిగతా సినిమాలు కూడా ఇదే బాటలో ఉండటంతో ఆడియన్స్‌లో కొంత ఆందోళన ఉంది. అయితే శర్వానంద్ టీమ్ మాత్రం ఈ విషయంలో ఒక డిఫరెంట్ నిర్ణయం తీసుకుంది. టాలీవుడ్ యంగ్ హీరో శర్వానంద్‌కు సంక్రాంతి సీజన్ ఒక ప్రత్యేకమైన సెంటిమెంట్. గతంలో 'ఎక్స్‌ప్రెస్ రాజా', 'శతమానం భవతి' వంటి సినిమాలతో భారీ పోటీ ఉన్నా బాక్సాఫీస్ వద్ద తన సత్తా ఏంటో నిరూపించుకున్నాడు. ఇప్పుడు కూడా అదే నమ్మకంతో 'నారీ నారీ నడుమ మురారి' అంటూ ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు. ఈ సినిమా ట్రైలర్ చూస్తుంటే ఒక క్లీన్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ అని అర్థమవుతోంది. 'సామజవరగమన' ఫేమ్ రామ్ అబ్బరాజు ఈ చిత్రాన్ని తెరకెక్కించడంతో వినోదానికి లోటుండదని ప్రేక్షకులు భావిస్తున్నారు. సాధారణంగా పెద్ద సినిమాలు సంక్రాంతికి వస్తున్నాయంటే చాలు, టికెట్ రేట్ల పెంపు గురించి చర్చ మొదలవుతుంది. భారీ బడ్జెట్ సినిమాల పెట్టుబడి త్వరగా రావడానికి నిర్మాతలు ప్రభుత్వం నుంచి ప్రత్యేక అనుమతులు తీసుకుని రేట్లు పెంచుతుంటారు. దీని వల్ల పండగ పూట ఫ్యామిలీతో కలిసి సినిమా చూడాలనుకునే సామాన్య ప్రేక్షకులపై ఆర్థిక భారం పడుతుంది. ఈ సంక్రాంతికి వచ్చే మిగతా సినిమాలు కూడా ఇదే బాటలో ఉండటంతో ఆడియన్స్‌లో కొంత ఆందోళన ఉంది. అయితే శర్వానంద్ టీమ్ మాత్రం ఈ విషయంలో ఒక డిఫరెంట్ నిర్ణయం తీసుకుంది. లేటెస్ట్‌గా జరిగిన ఈవెంట్‌లో శర్వానంద్ ఒక కీలక ప్రకటన చేశాడు. తమ సినిమా టికెట్ ధరలను ఎక్కడా పెంచడం లేదని, అన్ని థియేటర్లలో ఎంఆర్‌పీ రేట్లకే టికెట్లు అందుబాటులో ఉంటాయని స్పష్టం చేశాడు సంక్రాంతి రేసులో ఉన్న మిగతా పెద్ద సినిమాలు రేట్లు పెంచుకుంటున్నా, శర్వానంద్ తన సినిమాకు రెగ్యులర్ రేట్లనే ఉంచడం విశేషం. ఇది ఖచ్చితంగా ఒక తెలివైన ఎత్తుగడ అని చెప్పవచ్చు. తక్కువ ధరకే టికెట్ దొరుకుతుందంటే ఫ్యామిలీ ఆడియన్స్ ఈ సినిమా వైపు మొగ్గు చూపే అవకాశం ఎక్కువగా ఉంటుంది. జనవరి 14న విడుదల కానున్న ఈ సినిమాలో సంయుక్తా మీనన్, సాక్షి వైద్య హీరోయిన్లుగా నటిస్తున్నారు. సంక్రాంతి బాక్సాఫీస్ వద్ద పోటీ పడటం శర్వానంద్‌కు కొత్తేమీ కాదు. గతంలో లాగే ఈసారి కూడా తన కామెడీ ఎంటర్‌టైనర్‌తో సక్సెస్ అందుకోవాలని చూస్తున్నాడు. టికెట్ రేట్లు పెంచకపోవడం అనేది శర్వానంద్‌కు ఒక పెద్ద అడ్వాంటేజ్‌గా మారనుంది. మరీ ఎక్కువ అంచనాలు లేకపోయినా, ఒక మంచి ఎంటర్టైన్మెంట్ చిత్రం కోసం చూసే వారికి ఈ సినిమా ఒక ఆప్షన్‌గా నిలవనుంది. నిజానికి బాక్సాఫీస్ వద్ద నిలబడాలంటే టాక్ చాలా ముఖ్యం. మొదటి రోజే భారీ ఓపెనింగ్స్ రాకపోయినా, ఫ్యామిలీ ఆడియన్స్ ఆదరణ ఉంటే లాంగ్ రన్‌లో మంచి వసూళ్లు వచ్చే అవకాశం ఉంటుంది. శర్వానంద్ మార్కెట్ రేంజ్ కి తగ్గట్లుగా ఈ సినిమా బిజినెస్ కూడా డీసెంట్ గానే జరిగింది. మరి ఈ టికెట్ రేట్ల వ్యూహం సినిమా విజయానికి ఎంతవరకు సహకరిస్తుందో చూడాలి.

# శ్రీలీల ఇంకేం చేయాలి



శివ కార్తికేయన్ పరాశక్తి సినిమాతో టమిళ్ ఎంట్రీ ఇచ్చింది శ్రీలీల. ఈ సినిమాతో ఆమె అక్కడ గ్రాండ్ ఎంట్రీ ఇస్తుందని అనుకున్నారు. శివ కార్తికేయన్ పరాశక్తి సినిమాతో టమిళ్ ఎంట్రీ ఇచ్చింది శ్రీలీల. ఈ సినిమాతో ఆమె అక్కడ గ్రాండ్ ఎంట్రీ ఇస్తుందని అనుకున్నారు. సుధ కొంగర డైరెక్షన్‌లో తెరకెక్కిన పరాశక్తి ఒక సీరియస్ కథతో వచ్చింది. ఐతే సినిమాపై ఎన్ని అంచనాలైతే ఉన్నాయో వాటిని అందుకోవడంలో ఫెయిల్ అయ్యింది. పరాశక్తి సినిమా రిజల్ట్ శ్రీలీలని కూడా డిజప్పాయింట్ చేస్తుంది. ఆమె ఈ సినిమా మీద చాలా హోప్స్ పెట్టుకుంది. రిజల్ట్ ఎఫెక్ట్ శ్రీలీల మీద.. శ్రీలీల సినిమాలో ఉంది అంటే డాన్స్‌లు అదిరిపోతాయి. ఇదే ఆడియన్స్ రిజిస్టర్ చేసుకున్నారు. ఐతే ఆమె నటనా ప్రతిభ మాత్రం గుర్తించట్లేదు. అఫ్కోర్స్ భగవంత్ కేసరి తప్ప శ్రీలీల అంత బలమైన రోల్స్ చేసింది లేదు. ఐతే పరాశక్తి సినిమా విషయంలో శ్రీలీల చాలా కాన్ఫిడెంట్‌గా ఉంది. సూరరై పోట్రు లాంటి సినిమా తీసిన సుధా కొంగర డైరెక్షన్‌లో సినిమా కాబట్టి కచ్చితంగా సినిమా వర్క్ అవుట్ అవుతుందని అనుకోగా అది కాస్త రివర్స్ అయ్యింది. ముఖ్యంగా ఈ రిజల్ట్ ఎఫెక్ట్ శ్రీలీల మీద బాగా పడుతుంది. ఆల్రెడీ తెలుగులో వరుస ఫ్లాపులతో శ్రీలీల కెరీర్‌లో వెనకపడింది. ఆమె ఏం చేసినా సరే వర్క్ అవుట్ అవ్వట్లేదు. లాస్ట్ ఇయర్ రవితేజతో చేసిన మాస్ జాతర సినిమా కూడా డిజాస్టర్ అయ్యింది. శ్రీలీల కూడా ఇక నుంచి తన పంథ మార్చాలని చూస్తుంది. శ్రీలీలకు బాలీవుడ్ కెరీర్.. ఆమెతో లవ్ స్టోరీస్ తీస్తే బాగానే వర్క్ అవుట్ అవుతాయి కానీ ఆమెను కమర్షియల్ సినిమాలకే పరిమితం చేస్తున్నారు. ఐతే తెలుగు, తమిళ్‌లో శ్రీలీల కెరీర్ ఇలా ఉండగా బాలీవుడ్‌లో శ్రీలీల చేస్తున్న సినిమాపై మాత్రం హ్యూజ్ బజ్ ఉంది. అనురాగ్ బసు డైరెక్షన్‌లో తెరకెక్కుతున్న ఈ సినిమా విషయంలో బాలీవుడ్ ఆడియన్స్ అంతా కూడా సూపర్ ఎగ్జైట్ అవుతున్నారు. కార్తీక్ ఆర్యన్, శ్రీలీల జోడీ అదిరిపోతుందని అంటున్నారు. ఇప్పటికే ఆ సినిమా నుంచి వచ్చిన ప్రమోషనల్ కంటెంట్ సూపర్ బజ్ ఏర్పరచుకుంది. శ్రీలీలకు బాలీవుడ్‌లో కెరీర్ బాగుండాలంటే ఈ సినిమా కచ్చితంగా హిట్ కొట్టాల్సిందే. ఐతే సౌత్ లో కెరీర్ ఎలాగు అంత సాటిస్ఫైడ్‌గా లేదు కాబట్టి శ్రీలీల హిందీలోనే పట్టు సాధించాలని చూస్తుంది. మరి అమ్మడికి ఈ సినిమా ఎంత వరకు బూస్టింగ్ ఇస్తుంది అన్నది చూడాలి. ఓ పక్క సౌత్ హీరోయిన్స్ మధ్య పోటీ రసవత్తరంగా ఉంది. శ్రీలీల కెరీర్‌లో ఒక స్ట్రాంగ్ బూస్టప్ ఇచ్చే సినిమా పడాలి. పరాశక్తి తర్వాత ఆమె తెలుగు, తమిళ్‌లో ఎలాంటి ఆఫర్స్ అందుకుంటుందో చూడాలి. ప్రస్తుతానికి మాత్రం ఆమె హిందీ సినిమా మీదే తన ఫోకస్ అంతా పెడుతుంది.

# సెట్స్‌లో చిరు, వెంకీ.. మామూలు అల్లరి కాదు ఇది!



టాలీవుడ్ సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వం వహించిన మన శంకర వరప్రసాద్ గారు చిత్రం తాజాగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. మెగాస్టార్ చిరంజీవి హీరోగా, విక్టరీ వెంకటేష్ కీలక పాత్రలో కనిపించడంతో సినిమాపై మొదటి నుంచే భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఆ అంచనాలకు తగ్గట్లుగా సినిమాలో చిరు, వెంకీ ఇద్దరూ తమ నటనతో ప్రేక్షకులను అలరించారు. ముఖ్యంగా చిరు– వెంకీ మధ్య కెమిస్ట్రీ అందరినీ ఆకట్టుకుంది. సినిమాలో ఒకరి పాటకు మరొకరు స్టెప్పులు వేయడం, ఎమ్.ఎమ్.ఎస్ అంటూ సాగే ఫ్లాష్ బ్యాక్ సన్నివేశాలు, అదిరిపోద్ది సంక్రాంతి సాంగ్‌తో మాస్ ఆడియన్స్‌ను కావాల్సినంత ఎంటర్టైన్మెంట్ అందించారు చిరంజీవి, వెంకటేష్. సినిమా రిలీజ్ అయిన థియేటర్లలో కూడా మెగాస్టార్, విక్టరీ సీన్స్ కు అదిరిపోయే రెస్పాన్స్ వస్తోంది. అయితే MS+ సినిమా షూటింగ్ సమయంలో చిరంజీవి, వెంకటేష్ సెట్స్‌లో ఎలా ఉన్నారో చూపించే ఒక వీడియోను అనిల్ రావిపూడి తాజాగా సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఆ వీడియో ప్రస్తుతం నెట్టింట ఫుల్ వైరల్ అవుతోంది. షూటింగ్ సెట్స్‌లో ఇద్దరూ తమదైన యాక్షన్ తో నవ్వులు పూయిస్తూ సందడి చేసిన మూమెంట్స్ అందరినీ ఇప్పుడు ఆకట్టుకుంటున్నాయి. ఈ సందర్భంగా అనిల్ రావిపూడి మాట్లాడుతూ, తన అనుభవాన్ని ఎంతో ఎమోషనల్ గా వివరించారు. "స్టూడెంట్స్ బ్యాక్ బెంచ్‌లో కూర్చొని అల్లరి చేస్తారు కదా.. అలా చిరు గారు, వెంకీ గారు ఇద్దరు కలిసిపోయి పనిచేశారు. నాకు అసలు జీరో స్ట్రెస్. చాలా హ్యాపీగా వర్క్ చేశాను" అని తెలిపారు. ఇద్దరు స్టార్ హీరోలతో కలిసి పనిచేయడం తన కెరీర్‌తోపాటు జీవితంలో ఎప్పటికీ మరచిపోలేని అనుభవమని అనిల్ అన్నారు. "షూటింగ్ సెట్స్‌లో నేను క్లాప్స్ కొట్టా, ఈలలు వేశా. ఇద్దరినీ హగ్ చేసుకున్న సందర్భాలున్నాయి. షూటింగ్ స్పాట్‌లో చిరు గారు, వెంకీ గారితో కలిసి దాదాపు పది రోజులు పనిచేశాను. నా కెరీర్ లోనే కాదు, నా జీవితంలో కూడా ఆ పది రోజులు చాలా ప్రత్యేకం. ఆ సమయంలో గడిచిన ప్రతి మూమెంట్, ప్రతి సెకెండ్‌ను నేను ఎప్పటికీ మర్చిపోలేను" అంటూ అనిల్ రావిపూడి తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. చిరంజీవి, వెంకటేష్ లాంటి ఇద్దరు అగ్ర హీరోలు ఎంతో సరదాగా, ఫ్రెండ్లీగా సెట్స్‌లో పనిచేయడం తనకు మరింత ఉత్సాహాన్ని ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు.

వారి ఎనర్జీ, పాజిటివిటీ వల్ల షూటింగ్ అంతా పండుగ వాతావరణంలో సాగిందని తెలిపారు. మొత్తానికి, మన శంకర వరప్రసాద్ గారు మూవీ ద్వారా ప్రేక్షకులు తెరపై చిరు– వెంకీ సందడి ఆస్వాదిస్తుంటే, స్వీట్ మూమెంట్స్ ను అనిల్ పంచుకున్నారు. ఆ వీడియో చూసిన అభిమానులు ఇదే అసలైన ఎంటర్టైన్మెంట్, ఇద్దరూ మామూలు అల్లరి చేయలేదుగా అంటూ కామెంట్లు పెడుతున్నారు.

# నేచురల్ స్టార్‌కి రిపీట్ చేయడం నచ్చదా?



హీరో–హీరోయిన్ హిట్ కాంబినేషన్స్ అన్నవి కొంత మంది దర్శక, హీరోలు సెంటిమెంట్‌గా భావిస్తుంటారు. నటీన టుల ఎంపిక అన్నది కథ ఆధారంగా జరిగినా? హీరోయిన్ ఎంపిక విషయంలో హీరో ఇన్వాల్వ్ మెంట్ ఉంటుంది. ఏ హీరోయిన్ తీసుకుంటారు? అన్న దానిపై దర్శక, హీరోల మధ్య కొంత డిస్కషన్ జరుగుతుంది. ఇద్దరు ఓ నిర్ణయానికి వచ్చిన తర్వాత హీరోయిన్ ఎంపిక జరుగుతుంది. ఈ క్రమంలో హీరో కూడా కొంత మంది హీరోయిన్ల పేర్లను సూచి స్తాడు. దర్శకుడు కూడా తాను రాసిన పాత్రకు ఎవరైతో సరిపోతారో హీరోతో డిస్కస్ చేస్తాడు. ఈ విధానం అన్నది అన్నీ పరిశ్రమల్లో అమలులో ఉన్నది. దర్శకులు వీలైనంత వరకూ హీరో సూచించిన వారినే తీసుకోవడానికి మొగ్గు చూపుతుంటారు. ఈ క్రమంలో కొంతమంది హీరోలు రీపీటెడ్ భామల్నీ ఇష్టపడు తుంటారు. వాళ్లతో కలిసి పని చేస్తే హిట్ అవుతుందని నమ్ముతుంటారు. కానీ నేచురల్ స్టార్ నాని మాత్రం హీరోయిన్ ఎంపిక విషయంలో ఎలాంటి సెంటిమెంట్లు నమ్మడు అన్న విషయం వెలుగులోకి వచ్చింది. హీరోయిన్ ఎవర్ని తీసుకోవాలన్నది కొంత వరకూ ఇన్వాల్వ్ అవుతారుట. కానీ దర్శకుడిపై మాత్రం ఫలానా హీరోయిన్‌నే తీసుకుందామని ఒత్తిడి తీసుకురాడట. ప్రత్యేకించి ఆల్రెడీ నటించిన హీరోయిన్ అయితే లైట్ తీసుకోమంటాడుట. వీలైనంత వరకూ ప్రెష్ హీరోయిన్ అయితే బాగుంటుందని సజ్జెస్ట్ చేస్తాడుట. సీనియర్స్ కంటే కొత్త వారితోనే కలిసి పనిచేయడాన్ని తాను కంఫర్ట్‌గా ఫీల్ అవుతాడుట. మరి నాని కెరీర్‌లో ఇంత వరకూ ఎంతమంది హీరోయిన్లు రిపీట్ అయ్యారంటే ఇద్దరే ఇద్దరు కనిపిస్తున్నారు. నేచురల్ స్టార్ నాని హీరోగా నటించిన 'నేను లోకల్' సినిమా ఎంత పెద్ద హిట్ అయిందో తెలిసిందే. ఇందులో హీరోయిన్‌గా కీర్తి సురేష్ నటించింది. ఆ తర్వాత మళ్లీ ఇదే కాంబినేషన్‌లో 'దసరా' తెరకెక్కింది. ఈ సినిమా ఏకంగా బ్లాక్ బస్టర్ అయింది. 100 కోట్లకు పైగా వసూళ్లను సాధించింది. అనంతరం ప్రియాంక అరుల్ మోహన్ మళ్లీ రిపీట్ అయింది. 'నానీస్ గ్యాంగ్ లీడర్'లో అమ్మడు జంటగా నటించింది. కానీ ఆసినిమా అంచనాలు అందుకోలేదు. అయినా ఫలితంతో సంబంధం లేకుండా నాని మరోసారి 'సరిపోదా శనివారం'లో ఛాన్స్ ఇచ్చాడు. ఈ సినిమా మాత్రం బ్లాక్ బస్టర్ అయింది. కీర్తి సురేష్, ప్రియాంక అరుల్ మోహన్ ఇద్దరు సౌత్ భామలే. ఒకసారి సక్సెస్..మరోసారి ఫెయిల్యూర్ వచ్చినా ఎంపిక చేసాడు? అంటే నాని హిట్ కాంబినేషన్స్ అన్నవి పెద్ద నమ్మడని తెలుస్తోంది.

# బివిసిలో అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు

## - సాంప్రదాయ దుస్తులు, గంగిరెద్దులు, ప్రభలు, భోగి మంటలు, నృత్యాలు, రంగవల్లులు సాంస్కృతిక కార్యక్రమాలతో హోరెత్తిన సంక్రాంతి సంబరాలు








**అల్లవరం, (రాజధాని వార్తలు):** నిత్యము పుస్తకాలు, ప్రాక్టికల్స్, ల్యాబ్ లు, పరీక్షలు, చదువు అంటూ బిజీ బిజీగా ఉండే ఆ విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి ఉత్సాహంతో తాము చదువుకున్న కళాశాలలో ముందుగా సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం ఓడలరేవు బివిసి ఇంజ నీరింగ్ కళాశాలలో విద్యార్థులు శనివారం అంబరాన్నంటేలా సంక్రాంతి పండుగ సంబరాలను నిర్వ హించారు. భోగి మంటలు, సాంప్రదాయ దుస్తులు, గంగిరెద్దులు, ప్రభలు, నృత్యాలు, రంగవల్లులు, కళాఖండాలు, రకరకాల పిండివంటలు, సాంస్కృతిక కార్యక్రమాల మధ్య విద్యార్థులు వెల్లువిరిసిన ఆనందంతో బివిసి క్రాంతి-26 పేరిట అట్టహాసంగా సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల ఆవరణలో పల్లెలను తలపించేలా సెట్టింగ్‌లో పల్లెటూరు, గాడినుయ్యి, కోడి పుంజులు, ఆవు దూడ, బిందెలతో నీళ్లు తీసుకు వెళుతున్న పల్లెపడుచులు, రెండెడ్ల బళ్ళు వంటి కళాఖండాలను ఏర్పాటు చేసి పల్లెటూరి సంక్రాంతి సంబరాల అనుభూతిని కలిగించారు. విద్యార్థినులు లంగా ఓణి, సారీ వంటి రంగురంగుల సాంప్రదాయ దుస్తులతో తెలుగుతనం ఉట్టిపడేలా కళకళలాడారు. విద్యార్థులు పంచె కట్టుతో ఇది మన సాంప్రదాయం అని చాటేలా పల్లెటూరి పెద్దరికపు హుందాతనాన్ని చాటారు. రంగవల్లులు, మంగళ వాయిద్యాలు, నృత్యాలు, భోగి మంటలు, తెలుగు సాంప్రదాయ వంటకాలు, కొమ్మ దాసరులు, ప్రభలు, పందిళ్లు, ఎడ్ల బళ్ళు, గారడి వైద్యాలు, కేరళ సాంప్రదాయ వాయిద్యాల, వివిధ రూపాల శక్తి దేవతల కళా రూపాలు, కోలాటం, తీన్మార్ వాయిద్యాలతో కళా శాల ఆవరణ మారుమ్రోగింది. కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన పల్లెటూరి సెట్టింగ్ వద్ద విద్యార్థులు ఎగబడి ఫోటోలు చిత్రీకరించుకున్నారు. ఇంజనీ రింగ్ కళాశాలలో బ్రాంచ్‌ల వారీగా విద్యార్థులు వివిధ రకాల ప్రదర్శనలతో సంక్రాంతి వేడుకలు కన్నుల పండుగగా నిర్వహించారు. నేటి యాంత్రిక జీవితంలో మన సంస్కృతి, సాంప్రదాయాలను భావి తరాలకు అందించాలననే ఉద్దేశంతో కళాశాలలో సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించాం. విద్యార్థులకు విద్యతోపాటు మన సంస్కృతి, సాంప్రదాయాలు, ఆటపాటలు, ఆహ్లాదకరమైన పండగ వాతావరణం నడుమ సంతోషంగా ఉండాలని ఇటువంటి సంక్రాంతి సంబరాలతో విద్యార్థులలో మానసిక ఉల్లాసం పెంపొందుతుందని కళాశాల చైర్ పర్సన్ డా.బోనం కనకదుర్గ అన్నారు. చైర్ పర్సన్ కనకదుర్గ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి మహేశ్వర్, అధ్యాపక బృందం విద్యార్థులతో కలిసి సంక్రాంతి వేడుకలలో పాల్గొన్నారు. కళాశాల సెక్రటరీ బో కనకయ్య, వైస్ ప్రిన్సిపల్ డా.ఏ ప్రవీణ్, కార్యనిర్వహణాధికారి ఏ వై ఆర్ వి ప్రసాద్, వివిధ విభాగాధిపతులు, విద్యార్థినీ విద్యార్థులను, నిర్వాహకులను అభినందించారు.

# భవిష్యత్తును నాశనం చేసే వ్యసనాలకు యువత దూరం కావాలి

## - యువతను ఉద్దేశించి ప్రసంగించిన విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్, ఐపిఎస్





**విజయనగరం, (రాజధాని వార్తలు):** విజయనగరం పట్టణం గురజాడ కళా క్షేత్రంలో 'చేయూత' ఫౌండేషన్ అధ్యక్షులు ఎం. రాము ఆధ్వర్యంలో యువజన దినోత్సవాన్ని జనవరి 10న ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ ముఖ్య అతిధిగా హాజరై, ముందుగా జ్యోతి ప్రజ్వలనం చేసి, వివేకానందుని చిత్ర పటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ మాట్లాడుతూ వివేకానంద స్వామి జన్మదినానికి గుర్తుగా ప్రతీ ఏడాది యువజన దినోత్సవాన్ని నిర్వహించుకుం టున్నామన్నారు. ఈ దేశానికి యువతే వెన్నుముక, యువతే దేశాన్ని అన్ని రంగాల్లోను ముందుండి నడిపిస్తున్నారని వివేకా నందుడు బలంగా విశ్వసించేవారన్నారు. వివేకానందుని స్ఫూర్తిని, ఆశయాలను ముందుకు తీసుకొని వెళ్ళాలని, యువతలో చైతన్యం నింపాలనే సంకల్పంతో చేయూత ఫౌండేషను ఆధ్వర్యంలో ఈ బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహించకోవడం, పెద్ద సంఖ్యలో యువత పాల్గొనడం అభినందనీయమన్నారు. దేశానికి వెన్నుముకగా నిలవాల్సిన యువత ఇటీవల కాలంలో దురదృష్టవసాత్తు వ్యసనాలకు బానిసలవుతున్నారన్నారు. మద్యం, మత్తును కలిగించే గంజాయి, డ్రగ్స్ వంటి చెడు వ్యసనాలకు లోనై, భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నా రన్నారు. ఇటీవల గంజాయి కేసుల్లో అరెస్టు అయిన వారిలో యువతే ఎక్కువగా ఉంటున్నారన్నారు. తెలిసీ, తెలియని వయస్సులో మత్తుకు బానిసలవ్వడంతోపాటు, ప్రలోభాలకు లొంగడం, వ్యసనాలకు పెద్ద సంఖ్యలో డబ్బులు అవసరం కావడంతో గంజాయి అక్రమ రవాణకు పాల్పడుతూ, ఎన్.డి.పి.ఎస్. కేసుల్లో నిందితులుగా మారుతున్నారన్నారు. గంజాయిని వినియోగించినా, విక్రయించినా, రవాణకు పాల్పడినా చట్టాన్ని ఉల్లంఘించినట్లేనని, ఈ తరహా నేరాలకు పాల్పడితే ఏదో ఒక రోజు జైలుకు పోకతప్పదని యువతను తీవ్రంగా హెచ్చరించారు. గంజాయిపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతున్నదని, తీవ్రమైన నేరంగా పరిగణించి, కఠినమైన శిక్షలను కూడా విధిస్తుందన్నారు. మనకు తెలిసిన స్నేహితుల్లో కూడా ఈ తరహా అలవాట్లు ఉంటే వారికి దూరంగా ఉండాలన్నారు. లేకుంటే వారితోపాటు మీరు కూడా క్రిమినల్ కేసుల్లో నిందితులుగా మారుతారన్నారు. ఎవరైనా గంజాయి కలిగివున్నారనిగాని, సేవిస్తున్నారని గాని తెలిస్తే వెంటనే 100/112కు గాని 1972కు గాని సమాచారం అందించాలన్నారు. చదువుకునే సమయంలో చెడు వ్యసనాలకులోనై, ఉన్నత లక్ష్యలకు దూరమైతే వారి భవిష్యత్తు అంధకారమేనన్నారు. అదే విధంగా యువత మితిమీరిన వేగంతో వాహనాలను నడపొద్దన్నారు. ద్విచక్ర వాహనాలను నడిపే సమయంలో ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. హెల్మెట్ ధరించడం వలన ప్రమాదానికి గురైనా, స్వల్ప గాయాలతో ప్రాణాలతో బయటపడవచ్చునన్నారు. అదే హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనం నడిపి ప్రమాదానికి గురైతే, తలకు తీవ్రమైన గాయాలై, ప్రాణాలను కోల్పోయే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. అమ్మ మనకు జన్మనిస్తే, హెల్మెట్ పునర్జన్మ ఇస్తుందన్నారు. కావున, మీ కుటుంబ సభ్యులెవ్వరైనా హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనం నడిపితే, వారిని వారించాలని, తప్పనిసరిగా వారు హెల్మెట్ ధరించే విధంగా చూడాలన్నారు. కుటుంబంలో సంపాదించే వ్యక్తి పొరపాటున ప్రమాదాల్లో మరణిస్తే, వారి కుటుంబం చిన్నాభిన్నమై పోతుందన్నారు. కావున, ప్రతీ ఒక్కరూ భద్రత ప్రమాణాలను పాటించాలని, మన చుట్టు ప్రక్కల వాళ్ళు కూడా భద్రత పాటించే విధంగా చూడాలన్నారు. మైనరు బాలికల అవగాహనారాహిత్యం వలన సోషల్ మీడియా ప్రభావంతో ఆకర్షణలకు లోనై, లైంగిక దాడులకు గురవుతూ, భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారన్నారు. బాలికలపై లైంగిక దాడులను నియంత్రించుటకు ప్రత్యేకంగా పోక్సో చట్టం ఉందన్నారు. మైనరు బాలికలపై ఎవరైనా లైంగిక దాడులకు పాల్పడితే వారిపై పోక్సో చట్టం ప్రకారం కఠిన చర్యలు తప్పవన్నారు. సైబరు మోసాలు పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని, గుర్తు తెలియని వ్యక్తులు పంపే ఎపికె ఫైల్స్, లింకులను ఓపెన్ చెయ్యొద్దన్నారు. అవగాహన రాహిత్యం వలన ప్రజలు సైబరు మోసాలకు గురవుతున్నారన్నారు. డిజిటల్ అరెస్టు పేరుతో మోసాలకు పాల్పడే కేసుల్లో నేరగాళ్ళు సిబిఐ, ఎన్ఫోర్సుమెంట్ డైరెక్టరు, దర్యాప్తు సంస్థ, న్యాయమూర్తుల వేషధారణలో వాట్సాప్ కాల్స్తో అమాయకులను భయపెట్టి, వారి నుండి డబ్బులను దోచేస్తున్నారన్నారు. ఈ తరహా కాల్స్ వస్తే ప్రజలెవ్వరూ స్పందించవద్దని, స్థానిక పోలీసులకు సమాచారం అందించాలన్నారు. సైబరు మోసాలకు గురించి 1930కు ఫిర్యాదు చేయాలన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ, సాంకేతికత విజ్ఞానాన్ని పెంపొందించుకొంటూ, ప్రభుత్వం కల్పించే అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ, క్రమశిక్షణ, అంకితభావంతో ఉన్నతమైన లక్ష్యాలను చేరుకోవాలని, తల్లిదండ్రులకు, మీ గ్రామానికి మంచి పేరును తీసుకొని రావాలని జిల్లా ఎస్పీ ఎ.ఆర్. దామోదర్ ఆకాంక్షించారు. యువజనోత్సవాల్లో భాగంగా సమాజాభివృద్ధికి కృషి చేస్తున్న పట్టణంలోని పలు ఎన్.జి.ఓ. ప్రతినిధులకు జిల్లా ఎస్పీ ప్రశంసా పత్రాలను, జ్ఞాపికలను ప్రధానం చేసారు. ఈ కార్యక్రమంలో డిటిసి డి.మణికుమార్, ఎటికె స్పిరిచువల్ సర్వీస్ సొసైటీ వ్యవస్థాపకులు ఎం.డి. కరీముల్లా షరీఫ్, ప్రముఖ సామాజిక సేవా కార్యకర్తలు వెన్నెల చంద్రశేఖర్, బి.రాజశేఖర్, ప్రముఖ రచయిత, సాహితీవేత్త ఇ.సురేష్, మై భారత్ డివైసి ఎం ప్రేమ్ భరత్ కుమార్, వన్ టౌన్ సీఐ ఆర్.వి.ఆర్.కే.చౌదరి, ట్రాఫిక్ సిఐ ఎస్.సూరి నాయుడు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో యువత పాల్గొన్నారు.

# శివాలయంలో "సోమనాథ స్వాభిమాన్ పర్వ్



**గజపతినగరం, (రాజధాని వార్తలు):** స్థానిక శివాలయంలో శనివారం సోమనాథ స్వాభిమాన్ పర్వ్ కార్యక్రమం బి.జె.పి ఆధ్వర్యంలో ఘనముగా చేపట్టారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు మేటికోటి భాస్కరరావు మాట్లాడుతూ, గుజరాత్ రాష్ట్రంలో సోమనాథ్ జ్యోతిర్లింగ ఆలయాన్ని వెయ్యి సంవత్సరాల క్రితం మహమ్మదీయులు మన దేశంపై దండయాత్ర చేసిన సమయంలో ధ్వంసం చేశారని, ఆ తర్వాత పున్నర్నిర్మించడం, ఇలా స్వాతంత్ర్యం వచ్చే ముందు వరకు ధ్వంసము చేయడం జరుగుతూ ఉండేదని వివరించారు. 1947లో స్వాతంత్రం వచ్చిన తర్వాత సర్దార్ వల్లభాయ్ పటేల్ జ్యోతిర్లింగాలయాన్ని నిర్మిద్దామని ఆలోచన చేయగా, అప్పటి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ వ్యతిరేకించారన్నారు. అయినా పట్టువదలని సర్దార్ వల్లభాయ్ పటేల్ అప్పటి రాష్ట్రపతి బాబు రాజేంద్ర ప్రసాద్ చేతుల మీదుగా 1951 సంవత్సరంలో స్వామినాథ జ్యోతిర్లింగా ఆలయాన్ని పునర్నిర్మించడం జరిగిందన్నారు. ఈ చరిత్రను ప్రజలకు తెలియచేయాలనే సంకల్పంతో ప్రధాని మోడీ ఈ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా తలపెట్టారన్నారు. అందరికీ తెలియపరచడం కోసం మోడీ పిలుపుమేరకు ఈ కార్యక్రమాన్ని జరిపించడం జరిగినది ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ అధ్యక్షులు దొగ్గ దేవుడు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు ఆరిశెట్టి ఏడుకొండలు, మండల ప్రధానకార్యదర్శి కావుపాటి తౌడు, తవిటి నాయుడు,మాజీ సర్పంచ్, గురుస్వామి కందుల చిన్నయ్య స్వామి, శంకర్ శాస్త్రి, భువనేశ్వర్ శర్మ, వేద పండితులు పాల్గొన్నారు.

# యువతే దేశానికి వెన్నెముక : డి.ఎస్.పి భవ్యరెడ్డి





**గజపతినగరం, (రాజధాని వార్తలు):** యువతే దేశానికి వెన్నెముక అని బొబ్బిలి డిఎస్పి జి.భవ్యరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని మరుపల్లి బాలాజీ పాలిటెక్నికల్ కళాశాలలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలలో డీఎస్పీ జి.భవ్యరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, యువత స్వామి వివేకానంద ఆశయాలు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలన్నారు. హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. గంజాయి ఉపయోగించడం వలన కలిగే అనర్థాలను డి.ఎస్.పి వివరించారు.

ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.ఏ.వి. రమణ, సబ్ ఇన్స్పెక్టర్ కె. కిరణ్ కుమార్ నాయుడు పాల్గొన్నారు.

# కొల్లు వెంకట సుమంత్‌కు ముఖ్యమంత్రి సహాయ నిధి



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** 47వ డివిజన్ కార్పొరేటర్ కోట్లు రామకృష్ణ మరియు టిడిపి సీనియర్ నాయకులు కుమార్ బాలాజీ పాల్గొని చెక్కులు అందజేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు మున్సిపల్ పరిపాలన మరియు పట్టణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ సహాయంతో నెల్లూరు నగరంలోని 47వ డివిజన్‌కు చెందిన కుక్కలగుంట కొల్లు వెంకట సుమంత్ కు ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఖీ) నుండి ఆర్థిక సహాయం మంజూరైంది. మంజూరైన 1,42,620/- చెక్కును నెల్లూరులోని నారాయణ ఆఫీస్ నందు లబ్ధిదారునికి అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర మహిళా జనరల్ సెక్రెటరీ విజేత రెడ్డి, 47వ డివిజన్ కార్పొరేటర్ పోట్లూరి రామకృష్ణ మరియు టిడిపి సీనియర్ నాయకులు కువ్వారపు బాలాజీ పాల్గొని చెక్కును అందజేశారు.

# నిరుపేదలకు కుసుమంచి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వస్త్రాల వితరణ




**విజయనగరం, (రాజధాని వార్తలు):** విజయనగరంలో సుదీర్ఘకాలంగా సేవలందిస్తున్న కుసుమంచి ఫౌండేషన్ వ్యవస్థాపకులు కుసుమంచి సుబ్బారావు ఆధ్వర్యంలో బొండాడ వీధిలో కామాక్షమ్మ దేవాలయం కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో 500 నిరుపేద కుటుంబాలకు వస్త్రాల వితరణ గావించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కామాక్షమ్మ వారి దేవస్థానం చైర్మన్ నాగుమళ్ల శ్రీనివాస్ విశిష్ట అతిథులుగా హాజరైన కేదార శెట్టి లక్ష్మణ మూర్తి తదితరులు మాట్లాడుతూ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్‌గా పదవి బాధ్యతలు స్వీకరించడమే కాక జిల్లా కేంద్రంలో ఎటువంటి సేవ చేసేందుకైనా తానున్నానని ముందుకు వస్తూ కుసుమంచి. సుబ్బారావు స్ఫూర్తిదాయకంగా నిలిచారని అన్నారు. తెలుగు భాషా పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు సముద్రాల గురు ప్రసాద్ అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో విశ్రాంత ఉపాధ్యాయులు రాజారావు, బి రామానాయుడు తదితరులు పాల్గొన్నారు.

# రాయలసీమ లిఫ్ట్ ఆపేసింది వైసీపీనే...ఆగం చేస్తున్నదీ వైసీపీనే!

## - రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుపై స్టే నిజాలు దాచిపెట్టి చంద్రబాబుపై తప్పుడు ప్రచారం : వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఆగ్రహం



**వెంకటగిరి, (రాజధాని వార్తలు):** రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులు నిలిపివేసింది వైసీపీ ప్రభుత్వమేనని, అదే విషయాన్ని దాచిపెట్టి చంద్రబాబు నాయుడుపై తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఈ అంశంపై వైసీపీ నేతలు చేస్తున్న ప్రచారం పూర్తిగా అసత్యమని స్పష్టం చేశారు. రాయలసీమ, నెల్లూరు జిల్లాల సాగునీటి చరిత్రను పరిశీలిస్తే అభివృద్ధి పునాదులు ఎన్టీఆర్ హయాంలోనే పడినట్టు స్పష్టంగా కనిపిస్తోందన్నారు. 1983లో తొలిసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఎన్టీఆర్, రైతాంగానికి మేలు చేయాలన్న సంకల్పంతోనే కండలేరు జలాశయం నిర్మాణానికి శ్రీకారం చుట్టారని గుర్తుచేశారు. అప్పట్లో కండలేరు జలాలను పైపులైన్ ద్వారా చెన్నైకి తరలించాలన్న ప్రతిపాదనలను తిరస్కరించి, కాలువల ద్వారా నీటిని మళ్లిస్తే భవిష్యత్తులో ఉమ్మడి నెల్లూరు జిల్లాలో సుమారు 2.40 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందన్న దూరదృష్టితో నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. దాని ఫలితంగానే నేడు ఈ ప్రాంత రైతులు రెండు కార్లు పంటలు పండించగలుగుతున్నారని పేర్కొన్నారు. తర్వాత కాంగ్రెస్ పాలనలో తెలుగుగంగ బ్రాంచ్ కాలువలు నిర్లక్ష్యానికి గురయ్యాయని, చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం వాటిని పూర్తి చేసి చెరువులకు తెలుగుగంగ జలాలు అందించారని తెలిపారు.

రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు విషయానికి వస్తే, 2020 మే నెలలో అప్పటి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కేంద్ర జలశక్తి శాఖ, పర్యావరణ - అటవీ శాఖ, కృష్ణా నదీ యాజమాన్య బోర్డు అనుమతులు లేకుండానే ఈ ప్రాజెక్టును ప్రారంభించారని ఎమ్మెల్యే ఆరోపించారు. ఈ నిర్లక్ష్య నిర్ణయాలే ప్రాజెక్టు భవితవ్యాన్ని ప్రశ్నార్థకంగా మార్చాయని విమర్శించారు. తెలంగాణకు చెందిన గోవెల్ల శ్రీనివాస్ జాతీయ హరిత ట్రిబ్యునల్‌ను ఆశ్రయించడంతో, పర్యావరణ అనుమతులు లేవన్న కారణంతో ఈ ప్రాజెక్టుపై స్టే విధించిందని తెలిపారు. నాటి వైసీపీ ప్రభుత్వం ట్రిబ్యునల్‌లో సమర్థవంతంగా వాదనలు వినిపించకపోవడంతో, 2020 డిసెంబర్‌లోనే ప్రాజెక్టు పనులను నిలిపివేసినట్టు వివరించారు. ఈ ప్రాజెక్టు పైస్టే ఉన్నప్పటికీ మూడు సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా కొనసాగిన జగన్ మోహన్ రెడ్డి ఆ స్టే ఎత్తివేయడానికి ఎలాంటి ప్రయత్నాలు చేయలేదని ఆరోపించారు. దీనినిబట్టి ఈ ప్రాజెక్టుపై వైసీపీకి ఉన్న చిత్తశుద్ధి ఏంటో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. 2024లో ముఖ్యమంత్రి అయిన చంద్ర బాబు నాయుడు 2020లోనే ఈ ప్రాజెక్టును ఎలా ఆపేశారో వైసీపీ నేతలే చెప్పాలని అప్పటి వైసీపీ ప్రభుత్వాన్ని ప్రశ్నించి నట్లు గుర్తు చేశారు. ప్రాజెక్టును ఆపేసింది వైసీపీ ప్రభుత్వమే నని, ఇప్పుడు అదే పార్టీ రాజకీయ లబ్ధి కోసం ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. రాయలసీమ, నెల్లూరు జిల్లాలను సాగునీటితో సస్యశ్యామలం చేసిన ఘనత స్వర్గీయ ఎన్టీఆర్, నారా చంద్రబాబు నాయుడులకే దక్కుతుందన్నారు. గోదావరిలో వృథగా పోతున్న జలాలను కృష్ణానదికి మళ్లించి పట్టిసీమ ప్రాజెక్టు ద్వారా రైతులకు జీవనాధారం కల్పించిన దూరదృష్టి చంద్రబాబుకే చెందుతుందన్నారు. గత పదేళ్లుగా పట్టిసీమ ప్రాజెక్టు ద్వారా కరువు కాలాల్లో లక్షలాది ఎకరాల్లో పంటలు కాపాడబడ్డాయని, సోమశిల పరివాహక ప్రాంతంలో వర్షాభావ పరిస్థితుల్లో శ్రీశైలం నుంచి నీరు అందించి నెల్లూరు రైతాంగాన్ని ఆదుకున్నదీ చంద్రబాబు నాయుడేనని తెలిపారు. కండలేరు జలాశయ సందర్శన పేరుతో వైసీపీ విధ్వంసానికి కుట్ర చేస్తోందని ఆరోపించారు. ఇప్పటికైనా వైసీపీ నేతలు వాస్తవాలను గ్రహించి తప్పుడు ప్రచారాలకు స్వస్తి పలకాలని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ హితవు పలికారు.

# వాకర్స్ గవర్నర్‌గా ప్రమాణ స్వీకారం చేసిన నలుబోలు బలరామయ్య నాయుడు





























**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు నగరంలోని ఏసి సుబ్బారెడ్డి స్టేడియం సమీపంలో ఉన్న తిరుపతి నాయుడు కళ్యాణ మండపంలో వాకర్స్ గవర్నర్‌గా ప్రమాణ స్వీకారోత్సవము 203 జిల్లా (నెల్లూరు, ప్రకాశం గుంటూరు జిల్లాల) గవర్నర్‌గా నలుబోలు బలరామయ్య నాయుడు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమం బంధువులు స్నేహితులు శ్రేయోభిలాషుల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ ఫస్ట్ లేడీగా బలరామయ్య నాయుడు సతీమణి ఎన్ పద్మావతి పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా మరియు ఇన్స్టాలేషన్ ఆఫీసర్‌గా వాకర్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ పి.రవి రాజు హాజరై ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే నడవాలి నడిపించాలి. ఈ స్లోగన్‌తో ప్రతి ఒక్కరూ సేవా దృక్పథంతో పనిచేయాలి వాకర్ అసోసియేషన్ సేవా కార్యక్రమాలకు ప్రతీకగా ఉండాలని కోరారు. నలుబోలు బలరామయ్య నాయుడు మాట్లాడుతూ సేవా తత్వము సమాజ హితాన్ని కోరుకుంటుంది అని ఈ మూడు జిల్లాలకు ప్రతినిధిగా ఎన్నుకున్నందుకు సేవా కార్యక్రమాలలో విరివిగా పాల్గొని అందరి గవర్నర్లు కంటే మిన్నగా పనిచేస్తానని తెలియజేశారు. 203 జిల్లాను మన రాష్ట్రంలోనే ఉన్నతంగా తయారుచేస్తాను తెలిపారు. మరియు 2025 గవర్నర్ పెద్ది శివరాం ప్రసాద్ వాకర్ ఇంటర్నేషనల్ కార్యదర్శి కోనేటి రవిరాజు వాకర్ ఇంటర్నేషనల్ ట్రెజరర్ మునికృష్ణ వాకర్స్ ఇంటర్నేషనల్ మాజీ ప్రెసిడెంట్ ఎం.వి సుబ్బారెడ్డి ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఏకొల్లు రాఘవరెడ్డి రీజినల్ కౌన్సిలర్ పలగాటి శ్రీనివాసులు రెడ్డి షేక్ లాల్ వజీర్. ఎస్ రాఘవేంద్ర శెట్టి మొదలగు వారు ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమమును జయప్రదం చేశారు. వివిధ జిల్లాల నుండి వచ్చినటువంటి అతిథులు మరియు పిఎస్టి లందరిని సన్మానించడం జరిగింది.

# విశాఖ జూలో సందడి - కొత్తగా 14 వన్యప్రాణుల జననం





**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** విశాఖలోని ఇందిరా గాంధీ జూలాజికల్ పార్క్‌లో సంరక్షణ, పునరుత్పత్తి కార్యక్రమాలు ఆశాజనక ఫలితాలను ఇస్తున్నాయి.

జూలో గత కొన్ని వారాలుగా సాగుతున్న ప్రత్యేక కృత్రిమ పొదిగే ప్రక్రియ విజయ వంతమై పలు రకాల పక్షులు జంతువులు జన్మించాయి జూ వెటర్నరీ బృందం పర్యవేక్షణలో ప్రత్యేకంగా రూపొందించిన ఇన్క్యుబేటర్ల ద్వారా ఆరు ఈము పిల్లలు, ఒక బ్లాక్ స్వాన్,పిల్ల జన్మించాయి సరైన ఉష్ణోగ్రత, ఆర్ద్రతను పాటిస్తూ వీటిని పొదిగించడం విశేషం. వీటితో పాటు జూలో రెండు సాంబార్ జింకలు, రెండు నిలగా యిలు, మూడు జింక పిల్లలు (బ్లాక్ బక్స్) జన్మించాయి ఈ సందర్భంగా జూ క్యూరేటర్ జె.మంగమ్మ మాట్లాడుతూ వన్య ప్రాణుల సంరక్షణ, బ్రీడింగ్ కార్యక్రమాల్లో మా బృందం చూపు తున్న నైపుణ్యానికి ఈ కొత్త పుట్టిళ్లు నిదర్శనం ప్రస్తుతం ఈ చిన్నారి జీవులన్నీ ఆరోగ్యంగా ఉన్నాయి.

వెటర్నరీ వైద్యుల పర్యవేక్షణలో వీటికి ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నాం. సంద ర్శకులు ఇప్పుడు ఈకొత్త అతిథులను జూలో చూడవచ్చుని తెలిపారు.

# విశాఖపట్నం కేజీహెచ్ ఓపీ గేట్ దగ్గర అనాథ వృద్ధుడి మరణం - అవర్ హ్యాండ్స్ సేవా స్ఫూర్తి



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** కేజీహెచ్ ఓపీ గేట్ సమీపంలో ప్రభుత్వ ఉచిత అన్నదాన కార్యక్రమం అన్నా క్యాంటీన్ భోజనాలపై ఆధారపడి జీవిస్తున్న అనాథ వృద్ధుడు మృతి చెందాడు. మహారాణి పేట పోలీస్ హెడ్ కానిస్టేబుల్ పరవాడ కృష్ణ తక్షణమే స్పందించి, సంఘటన స్థలానికి చేరుకుని, 'అవర్ హాండ్స్ సంస్థ ప్రతినిధి పిల్లి గోవిందరాజుకి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే గోవింద రాజు తన సొంత ఖర్చులతో వారి సంస్థ యొక్క ఉచిత అంబులెన్స్ ద్వారా, మృతదేహాన్ని, చావులమదుము స్మశాన వాటికకు తరలించి అంత్యక్రియలు సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ సంఘటన అనాథులు, వృద్ధుల అవస్థలను గుర్తు చేస్తూ, సమాజంలో అందరూ ఆలోచించేలా చేస్తూ 'అవర్ హ్యాండ్స్ సేవా సంస్థ' స్మశాన వాటికి ఇంచార్జ్ ప్రసన్న కుమార్‌కి స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# RAJADHANI CLASSIFIEDS Ad. Call

9440662699, rajadhanivartalu.com

## EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ ఆఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

## HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యం.ఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

## MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్: 1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

## REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

## NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానానందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ టి.రమేష్, మంగళగిరి 0863-999999

## RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

## COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎప్లానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి ప్రాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పాట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్స్పోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699


# వెంకటేశ్వరునికి ఘనంగా పుష్ప అలంకరణ పూజలు





**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** ధనుర్మాస పూజల్లో భాగంగా మూడోరోజు పెద్దాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో స్వామివారిని పుష్పగందుడు అలంకారంలో ప్రత్యేక పూజలు అందుకున్నారు.

ఆలయ అధికారి జగదీశ్వరరావు, ఆలయ చైర్మన్ జల్లూరి వీర్రాజుల ఆధ్వర్యంలో వెంకటేశ్వర స్వామికి ఉదయం పంచామృతాభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామివారి దేవస్థానము పుష్పగందుడు, అన్నవరప్పాడు శ్రీనివాసుడుగా అలంకరణలో ఉంచి భక్తుల దర్శనానికి అనుమతినిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ అధికారి మాట్లాడుతూ ధనుర్మాస పూజల్లో భాగంగా స్వామివారికి తోమాల సేవ నిర్వహించి పుష్పయాగ పూజలు వైభవంగా నిర్వహించారు. సుమారు 50 రకాల పుష్పములతో వైభవంగా శ్రీ పుష్పయాగ పూజలు నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం నిర్వహిస్తు న్నట్టు చెప్పారు. ఈ పూజల్లో పాల్గొన్న భక్తులకు ప్రత్యేక ప్రసాదాలు అందజేశారు.

# ఎపెక్స్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

**కాకినాడ, (రాజధాని వార్తలు):** స్థానిక జగన్నాధపురం అపెక్స్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలను డైరెక్టర్ ఎం.డి.బేగ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన సంక్రాంతి గొప్పతనాన్ని, భోగి పండుగ విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం భోగి మంటను వెలిగించారు. భోగిమంటల వెలుగు వలె విద్యార్థులు అందరూ భవిష్యత్తులో అభివృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. పాఠశాల ఆవరణలో రంగవల్లులు, బొమ్మల కొలువు తీర్చిదిద్దారు. విద్యార్థులు హరిదాసు వేషధారణ, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉ



పాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సోమనాథ యాత్ర కోసం బీజేపీ ప్రత్యేక పూజలు

**సామర్లకోట, (రాజధాని వార్తలు):** ప్రసిద్ధ సోమనాథ యాత్ర విజయవంతం కావాలని కోరుతూ బిజెపి కాకినాడ జిల్లా అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు పంచరామ క్షేత్రం అయిన సామర్ల కోట శ్రీ కుమార రామ భీమేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో సోమనాద పరిక్రమ యాత్ర ప్రారంభం కానున్నట్లు విశ్వేశ్వరరావు తెలి పారు. ఈ సందర్భంగా భీమేశ్వర స్వామి ఆలయంలో బిజెపి రాష్ట్ర నేత డా.గౌరకపూడి చిన్నయ్య దొర ఆధ్వర్యంలో బాలా త్రిపుర సుందరి సమేత భీమేశ్వర స్వామికి విశేష పూజలు చేశారు. ఈవో బళ్ళ నీలకంఠం ఆధ్వర్యంలో అర్చకులు రాంబాబు శర్మ, వెంకన్న శర్మ, మూర్తి వినయ్ శర్మ స్వామివారికి పూజలు చేశారు. అనంతరం బిజెపి నేతలకు పండితులు వేద ఆశీస్సులు అందించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు విశ్వేశ్వరరావు మాట్లాడుతూ ఈనెల 11వ తేదీన ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో సోమ



నాథ పరాక్రమ యాత్ర ప్రారంభమవుతుందన్నారు. సోమనాథ్ స్వాభిమాన్ పర్వలో భాగంగా నిర్వహించే యాత్రలో హిందువుల అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు జనరల్ సెక్రెటరీ జానీ మోజెష్, అర్జున్ రావు, వల్లూరి బులియ్య, పుప్పాల గోవిందు, తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ దంపతులపై దాడి చేసిన దోషులపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని డి.ఎస్.పి కి వినతి



**అమలాపురం, (రాజధాని వార్తలు):** అంబేద్కర్ కోనసీమ జిల్లా కామనగరువు దళిత మహిళ సర్పంచ్ నక్క అరుణ కుమారి, ఆమె భర్త చంద్రశేఖర్‌పై అన్యాయంగా దాడి చేసిన నిందితులపై హత్యా యత్నం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని దళిత ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. కామనగురువులో సర్పంచ్ అరుణ కుమారి స్వగృహం వద్ద ఆదివారం దళిత ఐక్యవేదిక ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. అనంతరం అమలాపురం డిఎస్పి టిఎస్ఆర్కే ప్రసాద్‌ను కలిసి వినతిపత్రం అందించారు. ప్రభుత్వ కార్యక్రమం గ్రామ సభలో వందల మంది ప్రజలు ఉండగానే పథకం ప్రకారం టార్గెట్ చేసి గ్రామసభలో ఉన్న సర్పంచ్ దంపతులపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచారని డి.ఎస్.పికి వివరించారు. సర్పంచ్ చేసిన అభివృద్ధిని ఓర్వలేక కొంతమంది నాటుసారా కాసే సంఘ విద్రోహులు సర్పంచ్‌పై దాడి చేయడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్ కోన సీమ జిల్లాలో దళితులపై తరచూ ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని నిందితులను కఠినంగా శిక్షించకపోవడం వలనే నేరాలు అధికమవుతున్నాయని కామనగరువు సంఘటనపై సమగ్ర విచారణ జరిపి దోషులపై హత్యాయత్నం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా దళిత ఐక్యవేదిక అధ్యక్షులు డిబిలోక్, కన్వీనర్ జంగా బాబురావు, కార్యదర్శి ఇసుకపట్ల రఘుబాబు, కో కన్వీనర్ రేవు తిరుపతిరావు, కొంకి రాజామణి, కారెం వెంకటేశ్వరరావు, పెయ్యల పరశురాముడు, బొంతు బాలరాజు, దేవరపల్లి శాంత్ కుమార్, పెయ్యల శ్రీనివాసరావు, గిడ్ల వెంకటేశ్వరరావు, కాకర బాబ్జి, శెట్టిబత్తుల తులసిరావు, ముత్త బత్తుల శ్రీనివాసరావు, మెండి డేవిడ్ రాజు, గెద్దాడ బుద్ధరాజు, జల్లి శ్రీను, ఎస్ రామకృష్ణ, పులపర్తి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan